సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

2 ఫిబ్రవరి 2019 శనివారం

సంపుటి : 21 సంచిక : 189

ఎడిటర్ : వి.వి.రమణమూర్తి

పేజీలు : 8 । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow

www.leaderepaper.com

www.facebook.com /leaderramanamurthy/

www.twitter.com /leaderramanamurthy/



సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజిమెంట్

విశాఖపట్నం | శనివారం 2-2-2019



స్వచ్ఛందంగా నో బంద్

- ముందుకురాని జనం
- యధావిధిగా ఆర్టీసీ,ఇతర వాహనాలు రాకపోకలు
- కార్యాలయాలు, విద్యా సంస్థల నిర్వహణ యథాతథం
- రాజకీయ పార్టీల జెండాలు ఊరేగింపు,నిరసన నినాదాలు
- పలు చోట్ల అరెస్టులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ప్రత్యేక హోదా డిమాండ్‌తో ప్రత్యేక హోదా విభజన సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన బంద్ తుస్సుమంది. కోట్లాది మంది ఆంధ్రాజనం మనోభావాలు అద్దంపట్టేలా ఈ ఉద్యమం వుంటుందని అందరూ భావించినప్పటికీ, హోదా బంద్‌కు పసలేక పోయిందనే చెప్పాలి.టీడీపీ, వైఎస్ఆర్‌సీపీ, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఇలా దాదాపు అన్ని రాజకీయ పార్టీలు బంద్ నిర్వహించినప్పటికీ, వారికి మద్దతు కర వుయిందనే చెప్పాలి. సాదాసీదా బంద్‌లకు ఎక్కడిపడితే అక్కడ బస్సులు నిలిచిపోవడం, విద్యాసం స్థలు, కార్యాలయాలు,దుకాణాలు మూతపడడం, మహావిశాఖన గరం రోడ్డంతా బోసిపోయి, ఆందోళనకా రులతోనే నిండిపోవడం తెలిసిందే. అయితే ప్రతిష్టాత్మ కమైన హోదా బంద్ విషయంలో అంతగా స్పందన రాకపోవ డం పట్ల సర్వత్రా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నగ రంతో పాటు, జిల్లాకు రాకపోకలు చేసే ఆర్టీసీ బస్సులు ఎప్పటిలాగే వచ్చి వెళ్లాయి. ఆటోలు, ఇతర వాహనాలు సైతం యధేచ్ఛగా ప్రయాణం చేశాయి. ఇక ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు కూడా ధర్జాగా కనసాగాయి. దుకాణాలు కూడా తెరచుకున్నాయి. పలు చోట్ల ఆందోళనకారుల విజ్ఞప్తి మన్నించి పలువురు బంద్‌కు సహకరించినప్పటికీ, స్వ చ్ఛందంగా మాత్రం అత్యధికశాతం మంది ముందుకు రాకపోవడం విశేషం.బంద్ సందర్భంగా రాజకీయ పార్టీల హడావిడీ అధికంగా కనిపించింది. పలు ప్రాంతాల్లో పలు రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమ తమ జెండాలను పట్టుకొని ప్రదర్శనలు, ధర్నాలు చేశారు. అయితే వీరి మూలంగా ఎక్కడ రవాణా నిలిచిపోలేదు. ఒక వేళ ఎక్కడైనా ఆగినా కొంతసేపటికే పరిస్తితి సర్దుకుంది.ఇక వీరి నినాదాలు, ప్రసంగాలు విన్నవారు సైతం కరువయ్యారు. ఎన్నికల వేళ ఆయా రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాల్లో అంతా భావించారే తప్పా, ఇది 'ప్రత్యేక హోదా' ఉద్యమం అన్న విషయాన్నే ఎవరూ గ్రహించలేకపోయారు. మరో వైపు బంద్‌కు సంబంధించి ముందస్తంగా ప్రజల్లో అవగాహన కూడా కలిగించలేకపోయారని తెలుస్తోంది. దీంతో చాలా మందికి ఈ రోజు బంద్ వుందన్న విషయమే తెలియరాలేదు. మరికొందరైతే బంద్ అని తెలిసినప్పటికీ, మన ఆందోళనలు, బంద్‌లు ఏ పాటివో ముందుగానే గ్రహించి, ఇదేమీ అంత ప్రభావం కాదంటూ ధర్జాగా తమ తమ కార్యకలాపాల్లో బిజీబి జీగా వుండడం గమనార్హం. నగరంలోని మద్దిలపాలెం, జగదాంబ జంక్షన్,ఎన్ఏడీ కొత్తరోడ్డు, వేపగుంట, పెందుర్తి, గాజువాక,మధురవాడ ఇలా అనేక ప్రాం తాల్లో ఆందోళనలు చేశారు. పలు చోట్ల ఆందోళన కారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.రాష్ట్ర విభజన సమయం నుండి ఇప్పటి వరకు 'ప్రత్యేక హోదా' కోసం పోరాడి, పోరాడి జనం విసిగిపోయారో ? లేక మన రాష్ట్ర రాజకీయ పార్టీలకు చెందిన నాయ కుల ప్రసంగాలు, ఉద్యమాలపై నమ్మకం సన్నగిల్లిపో యిందో గాని 'హోదా'ఉద్యమాన్ని ఏ ఒక్కరు విశ్వసిం చకపోవడం వలనే ఈ పరిస్థితి దాపురించిందని పలువు రు బహిరంగంగానే పేర్కొంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు వివిధ రాజకీయ పార్టీలు నాయకులు, ఇక్కడో మాట ఢిల్లీలో మరో మాట ఆడుతుండడం, రాష్ట్ర విభజన సమయం నుండి ఇప్పటి వరకు వారం తా రాజకీయ లబ్ధికోసమే "ప్రత్యేక హోదా"ను పావులా వాడుకుం టున్నారన్న సత్యాన్ని గ్రహించారో ఏమోగాని, ఇదంతా వొత్తిత్తి ఉద్యమాలంటూ తెగేసి చెబుతున్నారు. ఏది ఏమైనా ఉవ్వెత్తిన సాగుతుందని భావించిన "హోదా" బంద్ తుస్సుమనిపోయిందనే చెప్పాలి.

వాసుపల్లికి టిక్కెట్ ఓకె...!

విశాఖపట్నం, న్యూస్ లీడర్: విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, అర్బన్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు వాసుపల్లి గణేష్‌కుమార్‌కు మరోమారు టీడీపీ టిక్కెట్ దక్కింది. వచ్చే ఎన్నికలలో ఆయనే తిరిగి దక్షిణ నియోజ కవర్గం నుంచి పోటీ చేస్తారు. ఈ మేరకు అధిష్టానం ఆయనకు సానుకూల సంకేతాలను పంపించడమే కాకుండా పనిచేసుకోమంటూ గట్టి భరోసా



ఇచ్చింది. దీంతో, వాసుపల్లి వర్గీయులు ఆనందభరితులు అవుతున్నారు. ఇదిలా ఉండగా, ఇప్పటికి రెండు విడతలుగా వాసుపల్లి దక్షిణ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఉంటున్నారు. ఆయన 2009 ఎన్నికలలో పోటీ చేసి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాస్ చేతుల్లో ఓడిపోయారు. అయినా పట్టువ దలకుండా నియోజకవర్గాన్ని అట్టిపెట్టు కుని పనిచేయడంతో ఆయనకే 2014 ఎన్నికల్లో టిక్కెట్ దక్కింది. దాంతో, ఆయన వైసీపీ అభ్యర్థి కోలా గురువులుపై మంచి ఆధిక్యతతో విజయం సాధించారు. 2019 ఎన్నికల వేళ ఆయనకు టిక్కెట్ దక్కుతుందా అని అంతా ఆసక్తిగా ఎదురుచూశారు. అయితే ఆయన పనితీరుపై అధినాయకత్వానికి అనుకూలంగా నివేదికలు రావడంతో వాసుపల్లికి లైన్ క్లియర్ అయింది. ఆయన్నే మళ్లీ పోటీకి పెట్టాలని హైకమాండ్ దాదాపుగా నిర్ణయం తీసేసుకుంది. ప్రచారం నిర్వహించుకోవాలంటూ కూడా సూచనలు ఇచ్చేసిందని చెబుతున్నారు. ఈ పరిణామంతో వాసుపల్లి వర్గీయులు ఆనందడోలికల్లో ఊరేగుతున్నారు.

డయల్ యువర్ వర్సిటీకి స్పందన

విద్యార్థుల సందేహాలకు సమాధానమిచ్చిన వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



విద్యార్థుల సందేహాలకు సమాధానమిస్తున్న వీసీ నాగేశ్వర రావు

ఆంధ్రాయూనివర్సిటీ, న్యూస్‌లీడర్: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రతీ నెల మొదటి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ యూనివర్సిటీకి మంచి స్పందన లభించింది. ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు స్వయంగా విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులు పరీక్షలు, సర్టిఫికేట్ల జారీ, దూరవిద్య ప్రవేశాలు, దూరవిద్య సర్టిఫికేట్ల జారీ తదితర అంశాలపై 26 మంది ఫోన్‌లో తమ సందేహాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, డీన్‌లు ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, పి.హరి ప్రకాష్, కె.చంద్ర మౌళి, ప్రవేశాల సంచాలకులు నిమ్మ వెంకట రావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంద్‌తో కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలి !

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర బం ద్ కేంద్ర ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణ మూ ర్తి అన్నారు. సాధన సమితి ఆధ్వ ర్యంలో నగరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ చివరి సమా వేశాల లో ఓట్ ఒన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెడుతున్న సం దర్భంగా విభజన బిల్లులో ఇచ్చిన హామీల అమలు, విశాఖ రైల్వే జోన్,తదితర హామీలు అమలు చేయాలని సీపీఐ తో సహా ఇతర రాజకీయ పార్టీలు, ప్రజాసం ఘాలు,గడిచిన నాలుగున్నర ఏళ్లుగా పోరాటాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే బిజెపి ఏమాత్రం పట్టించుకోకుండా 5 కోట్ల ఆంధ్రా ప్రజలను మోసం చేసిందని విమర్శించారుగడిచిన మూడు రోజులుగా ఢిల్లీలో రైల్వే జోన్ సాధన సమితి తరుపున తాను, ఉత్తరాంధ్ర చర్చా వేదిక తరుపున మాజీ మంత్రి, పూర్వ పార్లమెంట్ సభ్యుడు కొణతాల రామకృష్ణ భారత ఉప రాష్ట్ర పతిని వివిధ రాజకీయ పార్టీ ల నాయకత్వాన్ని కలిసి బిజెపి ఏపీకి జరిగిన అన్యాయం వివరించామని, ముఖ్యంగా ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు ఆంధ్రప్రదేశ్ కి జరిగిన అన్యాయం పై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. ఏది ఏమైనా ఈ ఆఖరి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లో నైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం చేయాలని లేని పక్షంలో బీజేపీని ఆంధ్రప్రదేశ్ లో తరిమికొడతారని హెచ్చరించారు.





నిరసన కారులు అరెస్ట్

ఉదయం 5 గం ల నుండి మద్దిలపాలెం జాతీయ రహదారిపై రాకపోకలను అంతరాయం ఏర్పడింది. పోలీసులు రహదారి వదలాలి అని చేసిన హెచ్చరికలు సీపీఐ నాయకులు కార్యకర్తలు బీష్మించుకొని కూర్చోవడంతోల్ల నిరసన కారులను అరెస్టు చేసి మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్య దర్శి జె. వి. సత్యన్నారాయణ మూర్తి, జిల్లా కార్యదర్శి బి వెంకట రమణ, నగర కార్యదర్శి ఎం. పైడిరాజు, ఎ పి నిరుద్యోగ జె. ఎ. సి నాయకుడు సమయం హేమంత్ కుమార్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అత్తిలి విమల, నాయ కులు జి.వామనమూర్తి,ఎస్. కె.రెహమా న్, ఎం.డి.బేగం,ఎ.ఐ. ఎస్.ఎఫ్. జిల్లా కార్యదర్శి జి.ఫనీంద్ర, ఎ.ఐ.వై.ఎఫ్.జిల్లా కార్యదర్శి పి.చంద్రశేఖ ర్,ప్రజానాట్యమండలి నాయకుడు ఎన్. అప్పన్న, సీపీఐ నాయకులు కె లక్ష్మణరావు, పి.శ్రీనివాస్, జి. ఓబులేసు, స్వామి,ఎన్.నాగ భూషనరావు,కరక రమణ, వి. నల్లయ్య లతో 21 మందిని అరెస్ట్ చేశారు.



విభజన చట్టం అమలు కోరుతూ ఆందోళన చేస్తున్న లాయర్లు

పారిశ్రామికవాడలో ప్రత్యేక హోదా ఆందోళన

గాజువాక, న్యూస్‌లీడర్: నవ్యాంధ్రకు ప్రత్యేక హెూదా డిమాండ్ చేస్తూ శుక్రవారం బిజెపి యేతర పార్టీలు నిర్వహించిన ఆందోళన పారిశ్రా మికవాడలో ఉద్రుతంగా జరిగింది. అధికార తెలుగుదేశం పార్టీతో పాటు, కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్టులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. అనుబంధ సంఘాలు ఐద్వా, మేధావుల సంఘాలు ఈ ఆందోళన పాల్గొన్నాయి. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో పేర్కొన్న విశాఖ రైల్వేజోన్, ప్రత్యేకహెూదాను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పాతగాజువాక జంక్షన్‌లో ఉభయ కమ్యూనిస్టులు, ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో రాస్తారోకో, మానవహారాలు నిర్వహించారు. టిడిపి శ్రేణులు ర్యాలీలు నిర్వహించారు. కాగా, గాజువాక కోర్ట్ కాంప్లెక్స్ ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నినాదాలిచ్చారు. ప్రత్యేక హెూదాను తక్షణమే అమలు చేయాలని, పెండింగ్ ప్రాజెక్టులకు తగినంత నిధులు మంజూరు చేయాలని, విశాఖ రైల్వేజోన్ ప్రకటించాలని, వెనుక బడిన జిల్లాలకు ప్రత్యేక నిధులివ్వాల ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, మేకా పట్టాభిరామా రావు, రాం సుధాకర్, రొయ్య విశ్వనాథం, వేధమణి, కెవి స్వామి, వేణు, గొలగాని అప్పారావు, రమణ బాబు, పల్లా శ్రీనివాస్, మురళీకృష్ణరాజు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల నిరసన



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: కేంద్ర భారతీయ జనతా పార్టీ ప్రత్యేక హోదా, రాష్ట్ర విభజన విషయంలో కేంద్రం మోసం చేసిందని మన్యంలో శుక్రవారం స్థానిక టిడిపి 36, 40, 41, 43 టీడీపీ వార్డుల అధ్య క్షులు ఆధ్వర్యంలో కంచరపాలెం మెట్టు వద్ద నిరసన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.

కేంద్రం విభ జన సమయంలో హామీలను తుంగలో తొక్కి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారని ఈ సందర్భంగా 43 వార్డ్ టీడీపీ అధ్యక్షుడు సరగడం రాజశేఖర్ పేర్కొ న్నారు. ఈ మేరకు విభజన హామీలను అమలు చేయా లని, విశాఖపట్నం రైల్వే జోన్ తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మౌన ప్రదర్శన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో 41వార్డ్ టీడీపీ అధ్యక్షుడు పెంటకోట త్రినాథరావు, 40 వార్డ్ టీడీపీ కార్యనిర్వా హక కార్యదర్శి సదరం జ్ఞానేష్, కె వెంకట్రావు, రంజిత్ కుమార్, మహిళలు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన...

గోపాలపట్నం,న్యూస్ లీడర్ : ప్రత్యేకహోదా సాధన సమితి పిలుపుమేరకు శుక్రవారం గోపాలపట్నం ప్రధాన రహదారి ఆనుకొని ఉన్న రామాల యం వద్ద తెలుగుదేశం కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి వినూత్నంగా నిరసన తెలియచేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్ ను మోసం చేసిందన్నారు .ప్రత్యేక హోదా కోసం విభజన హామీలు అమలు చేసేందుకు ఎవరు ఎన్ని పోరాటాలు చేసిన వారికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఇదిలావుండగా ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తున్న వారికి మద్దతుగా ముఖ్య నాయకులు తప్పితే కార్యకర్తల కనబడకపోవడం విశేషం.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 66, 68 వార్డులో ఉన్న తెలుగుదేశం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జాతీయ రహదారి నిర్బంధన

మధురవాడ,న్యూస్‌లీడర్:ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోరుతూ రాష్ట్ర వాప్తంగా నిర్వహించిన బంద్‌లో భాగంగా సిపిఎం,సిపిఐ ఆధ్వ ర్యంలో శుక్రవారం కొమ్మాది కూడలి నుంచి మధురవాడ జాతీయ రహ దారి వరకు భారీ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా మధురవాడ జాతీయ రహదారిపై నిరసనకారులుధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా సిపిఐ నాయకులు డి. అప్పలరాజు మాట్లాడుతూ విభజన హామీను తక్షణమే నెరవేర్చి ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరిగేలా చేయాలని లేకుంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు పి.రాజ్ మార్ ,డి భారతి ,ఎ . గురుమూర్తిరెడ్డి ,సీపీఐ నాయకులు వి. సత్యన్నారాయణ, వేళంగి రావు, ఎం సన్ని పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.



సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
శనివారం • 2 ఫిబ్రవరి 2019 । సంపుటి : 21 సంచిక : 189 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad
Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/

కేంద్రబడ్జెట్ ముఖ్యాంశాలు

- ఉపాధి అవకాశాలు మెరుగుపరడటంతో ఈపీఎఫ్‌వో సభ్యులు పెరిగారు.
- బోనస్ పరిమితి 21వేల పెంపు
- గ్రాట్యూటీ పరిధి 10 లక్షల నుంచి 30 లక్షల పెంపు
- ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కార్మికులు, ఉద్యోగులకు అందాలి
- ఎన్‌పీఎస్ విధానంలో ప్రభుత్వ వాటా 14 శాతానికి పెంపు
- చిన్నసన్నకారు రైతుల కోసం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రవేశపెడుతున్నాం.
- ఈ పథకం ద్వారా చిన్నసన్నకారు రైతులకు ఏడాదికి రూ. 6వేల సాయం అందజేస్తాం.
- ఐదెకరాల కంటే తక్కువ భూమి ఉన్న రైతులకు ఈ పథకం వర్తింపు
- రైతు సాయం కోసం 75 వేల కోట్ల బడ్జెట్ కేటాయింపు
- నేరుగా ఖాతాలోకే కేంద్రం నగదు సాయం. మూడు విడతల్లో నగదు అందజేత. తొలి విడతగా తక్షణమే రూ. 2వేల సాయం.
- రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధం లేకుండా ఈ నగదు నేరుగా రైతుల ఖాతాలోకి మళ్లింపు
- 50 కోట్ల మందికి వైద్య సదుపాయాలు
- గడిచిన ఐదేళ్లలో ఆరోగ్యం రంగం భారీ మార్పులు చూసింది.
- ప్రధాని మోదీకి ప్రజల ఆరోగ్యంపై ఎంతో ఆందోళన ఉండేది.
- 50 కోట్ల మందికి వైద్య సదుపాయాలు
- అందించేందుకు ఆయుష్మాన్ పథకం ప్రవేశపెట్టాం.
- ఆయుష్మాన్ భారత్ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద పథకం
- దేశ ఆత్మవిశ్వాసాన్ని మోదీ ప్రభుత్వం పెంచింది.
- 2020లోగా నవభారతాన్ని చూడబోతున్నాం
- దేశ ఆర్థిక వ్యవస్థ క్రమంగా గాడిన పడింది.
- జీడీపీ వృద్ధి రేటులో గణనీయ పురోగతి సాధించాం
- విధాన నిర్ణయాల్లో వేగం పెంచాం
- గడిచిన ఐదేళ్లలో భారత్ అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది.
- డబుల్ డిజిట్ ద్రవ్యోల్బణాన్ని తగ్గించాం.
- ప్రపంచంలోనే ఆరో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశం భారత్
- నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టాం

మిగతా 7లో ▶

రైతుకు రొక్కం

కేంద్రబడ్జెట్ 2019 ప్రవేశపెట్టిన గోయల్

ఎకరాకు రూ. 6వేలు సాయం..మధ్యతరగతికి మహా భాగ్యం


రూ.5లక్షల వరకు ఆదాయపన్ను లేదు

మోడీ ఆకర్షక బడ్జెట్

చిన్న రైతుకు ఎకరానికి మూడువిడతల్లో కేంద్ర సాయం

ఐదు ఎకరాలలోపున్న రైతులకు లబ్ధి

అన్ని వర్గాలపై వరాల జల్లు కురిపించిన నమో





న్యూఢిల్లీ, అంతా అనుకున్నట్లుగానే కేంద్ర బడ్జెట్ పూర్తిగా వరాల జల్లులను కురిపిస్తోంది. ముఖ్యంగా, రైతాంగం పట్ల మోడీ సర్కార్ పూర్తి ప్రేమను చూపిస్తోంది. అయిదు ఎకరాల్లోపు ఉన్న రైతులకు ఎకరానికి ఆరు వేల ధనసాయం అందిస్తామని కూడా ఆయన చెప్పారు. అలాగే, ప్రతి ఏడాదీ పెట్టుబడి సాయం అందిస్తామని కూడా ఆయన తెలిపారు. మూడు ఇన్ స్టాల్ మెంట్ల ద్వారా డబ్బు అందుతుందని ఆయన చెప్పారు. అలాగే, చిన్న, సన్నకారు రైతుల బ్యాంక్ అకౌంట్లలోకి నేరు గా డబ్బు అందిస్తామని ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు లోక్ సభలో 2019-20 మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనలను పీయుష్ గోయల్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా గోయల్ మాట్లాడుతూ, నరేంద్ర మోదీ సారథ్యంలో సుస్థిర పాలన అందించా మని ఈ సందర్భంగా గోయల్ చెప్పారు. రైతుల పాలన రెట్టింపు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. అందరికీ ఇళ్లు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని, ఆర్థిక వృద్ధిలో శరవేగంగా దూసుకెళుతున్న ఇండియా అని ఆయన తెలియచేశారు. ప్రపంచంలోనే ఆరో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ఆయన అన్నారు. అదే విధంగా, 2018-19 ద్రవ్యలోటు అంచనా 3.4 శాతంగా ఉందని తెలిపారు. కరెంట్ అకౌంట్ లోటును 5.6 శాతం నుంచి 2.5 శాతానికి తగ్గించా మని, మోడీ ప్రభుత్వం లోనే పెరుగుతున్న ధరల నడ్డి విరిచామని చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని కిందకు తెచ్చేందుకు ఎన్డీయే కృషి ఫలించిందని గోయల్ వివరించారు. మా పాలనలో దేశం మళ్లీ అభివృద్ధి పట్టాలు ఎక్కిందని ఆయన అన్నారు. నిర్ణయాలు తీసుకోలేని దశ నుంచి ఆత్మవిశ్వాసం దిశగా పరుగులు పెడుతున్నామని కూడా ఆయన చెప్పారు. అదే విధంగా, 3 లక్షల కోట్ల రూపాయల విలువైన మొండి బకాయిలను రికవరీ చేశామని తెలిపారు. అలాగే, బ్యాంకులకు రూ. 2.60 లక్షల కోట్ల మూలధన నిధులను అందించామని చెప్పారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ ఇబ్బందులను అధిగమిస్తున్నాయని ఆయన తెలిపారు. అవినీతి రహిత ప్రభుత్వాన్ని తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోదీదేని గోయల్ చెప్పారు. అలాగే, 'స్వచ్ఛభారత్'ను అత్యంత విజయవంతం చేశామని, అగ్రవర్ణాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించామని, ఉపాధి హామీ పథకానికి

మిగతా 7లో ▶



అసంఘటిత కార్మికులకు పింఛన్

నెలకు రూ. 100 కడితే.. జీవితాంతం రూ. 3 వేల పెన్షన్..

న్యూఢిల్లీ: లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్ పథకాన్ని ప్రకటించింది. 'ప్రధానమంత్రి శ్రమయోగి మాన్ ధన్' పథకం కింద అసంఘటిత రంగంలోని కార్మికులకు 60 ఏళ్లు దాటాక నెలనెలా పెన్షన్ ఇస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఇందుకోసం కార్మికులు ప్రతీ నెల కనీస మొత్తం కడితే సరిపోతుందన్నారు. నెలకు రూ. 15,000 అంతకంటే తక్కువ పొందే కార్మికులు ఇందుకు అర్హులని తెలిపారు. వీరంతా 60 ఏళ్లు చేరుకున్నాక నెలకు రూ. 3,000 పెన్షన్ అందుకుంటారని వ్యాఖ్యానించారు. ఒకవేళ 29 ఏళ్ల వయసులోని

మిగతా 7లో ▶

రోషం లేదా.. తమాషాగా ఉందా...

సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు...విష్ణుకుమార్‌రాజుపై బాబు తిట్ల పురాణం




అమరావతి: బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం అసెంబ్లీలో విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ.. కేంద్ర చాలానే ఇచ్చిందని లెక్కలు చెబుతుంటే చంద్రబాబు మధ్యలో అడ్డుకున్నారు. సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని విష్ణుపై చంద్రబాబు ఫైర్ అయ్యారు. కేంద్ర సంస్థలు ఎవరి కోసం ఇస్తారని.. ఎవడబ్బ సొమ్మని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధిగా ఉండటానికి విష్ణుకుమార్ రాజుకు అర్హత లేదన్నారు. రక్తం ఉడికిపోతుందన్నారు. "ఎవరికి ఊడిగం చేస్తారు? ఏం చేస్తారయ్యా మీరు? జైల్లో పెడతారా... ఆవేదన ఉండదా మాకు? తమిళులకి ఎన్ని ఇచ్చారు? గుజరాత్‌కి ఎన్ని ఇచ్చారు.? రోషం లేదా? తమాషాగా ఉందా.. న్యాయం జరిగేంత వరకు వదిలి పెట్టాం. వినేవాళ్లు ఉంటే చెవుల్లో పువ్వులు పెడతారండి. మహిళలు వచ్చి.. పోరాడతామంటున్నారని.. పెన్షన్ డబ్బులు విరాళంగా ఇస్తున్నారని .. ఆంధ్ర ప్రజలకు పౌరుషం లేదా అని అడుగుతున్నారని.. సాధారణ మహిళలకు ఉండే పరిజ్ఞానం మీకు లేదా" అని ప్రశ్నించారు.

విశాఖరైల్వేజోన్ ఊసే లేదు

న్యూఢిల్లీ: 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర మధ్యంతర బడ్జెట్‌ను పీయూష్ గోయల్ శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తన బడ్జెజ్ ప్రసంగంలో ఎక్కడా విశాఖ రైల్వేజోన్ గురించి మాట్లాడలేదు. అలాగే కడప ఉక్కు ఫ్యాక్టరీకి కూడా ఎలాంటి కేటాయింపులు జరపలేదు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా ఆంధ్రప్రదేశ్‌కు రాయితీలు, రైల్వేజోన్ వచ్చే అవకాశం ఉందంటూ.. రెండు మూడు రోజులుగా కొందరు బీజేపీ నేతలు హడావుడి చేశారు. ఇప్పుదంతా వట్టిదేనని తేలిపోయింది. ఈ బడ్జెట్‌లో కూడా తెలుగు రాష్ట్రాలకు మళ్లీ నిరాశే ఎదురైంది. ముఖ్యమైన ప్రాజెక్టులకు ఎలాంటి కేటాయింపులు కనిపించలేదు. ఏపీకి మరోసారి మోదీ తీవ్ర అన్యాయం చేశారు. గడిచిన ఎన్నికల్లో విశాఖకు ప్రత్యేక జోన్ ఇస్తామని ప్రస్తుత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు విశాఖలో వీదివీదిన విస్తృత ప్రచారం చేశారు. నాలుగేళ్లుగా ప్రతీ బడ్జెట్‌లోను ఇదిగో అదిగో అంటూ ఎప్పుడూ మొండిచేయే చూపించారు. నేడు జరిగిన ఆఖరి బడ్జెట్‌లో కూడా అదే వైఖరిని ప్రదర్శిన మోడీపై విశాఖవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైల్వేలకు రూ.64 వేల 587 కోట్లు



న్యూఢిల్లీ: రైల్వే రంగానికి బడ్జెటరీ సపోర్టు కింద రూ. 64 వేల 587 కోట్లు కేటాయించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. మిజోరాం, మేఘాలయా రాష్ట్రాలను రైల్వేతో అనుసంధానం చేశామన్నారు. రైల్వేల చరిత్రలో ఇది ప్రమాదాలు తక్కువగా ఉన్న ఏడాది అని స్పష్టం చేశారు. బ్రాడ్‌గేజ్‌లో కాపలా లేని గేట్లను తొలగిం చామని తెలిపారు. ఈశాన్య భారతానికి కూడా మౌలిక రంగ అభివ ృద్ధి ఫలితాలు అందిస్తున్నామని చెప్పారు. సాగర్‌మాల కింద పోర్టుల ద్వారా సరుకు రవాణా చేస్తున్నామన్నారు. బ్రహ్మపుత్ర ద్వారా ఈశాన్య రాష్ట్రాలకు సరుకు రవాణా అవుతుందన్నారు.

గృహ కొనుగోలుదారులకు పన్ను తగ్గింపు



న్యూఢిల్లీ : మధ్య తరగతి వర్గాలకు పన్ను భారాన్ని తగ్గించడమే తమ లక్ష్యమని ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. చిన్న వ్యాపారులకు ప్రత్యేక లబ్ధి చేకూర్చుతామన్నారు. ఈ ఏడాది పన్నుల వసూళ్ళు రూ. 12 లక్షల కోట్లకు పెరిగినట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వ హయాంలో 34 కోట్ల జన్ ధన్ యోజన ఖాతాలు తెరిచి నట్లు చెప్పారు. ఆధార్‌ను దాదాపు సార్వజనీనంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. దీని వల్ల పేదలు, మధ్య తరగతి వర్గాలవారు ప్రభుత్వం ఇచ్చే ప్రయోజనాలను నేరుగా పొందగలుగుతున్నట్లు తెలిపారు. జీఎస్‌టీ వల్ల వ్యాపారం చేయడం సులభమైందన్నారు. జీఎస్‌టీ వసూళ్ళు జనవరిలో రూ. 1 లక్ష కోట్లు దాటినట్లు చెప్పారు. గృహ కొనుగోలుదారులకు జీఎస్‌టీ భారాన్ని తగ్గించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే దశాబ్దానికి తగిన దార్శనికతతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు.

ఆదాయపు పన్ను పరిమితి పెంపు ఎంతంటే..



వేతన జీవులకు, పింఛన్ దారులకు కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ఊరట కల్పించింది. ఆదాయపు పన్ను పరిమితిని రూ. 5లక్షలకు కేంద్రం పెంచింది. వార్షిక ఆదాయం రూ. 5లక్షల వరకూ ఉన్న వారు ఇకపై ఆదాయపుపన్ను చెల్లించనవసరం లేదు. స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి రూ. 40 వేల నుంచి రూ. 50 వేలకు పెంచారు. పోస్టల్, బ్యాంకు డిపాజిట్లపై టీడీఎస్ పరిమితిని పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. టీడీఎస్ పరిమితి రూ. 10 వేల నుంచి రూ. 40 వేలకు పెంచుతూ కేంద్ర ఆర్థిక శాఖ తాత్కాలిక మంత్రి పీయూష్ గోయల్ బడ్జెట్‌లో ప్రకటించారు.

బడ్జెట్ వార్తలు 7లో

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం,
ఉత్తరాయనం,
హేమంత ఋతువు
పుష్య మాసం
బహుళ పక్షం

త్రయోదశి రా.9-20 వరకు
పూర్వాషాఢ రా.11-55 వరకు
వర్జ్యం ఉ. 7-51 నుండి 9-39 వరకు
దు.ము: ఉ.6-20 నుండి 8-05 వరకు
రా.కా.ప.9-14 నుండి 10-45 వరకు

ఇదేంటి..తమ్ముడు

ప్రీపోల్ సర్వేలతో జాతీయ మీడియా వర్గాలు హోరెత్తిస్తున్నాయి. ఈ సర్వేలు.. నిజమా అబద్ధమా.. అనేది వాదన ఎలాగూ ఉండనే ఉంటుంది. వందకు వందశాతం నిజం అని అనడానికీ లేదు, అలాగని మరీ కొట్టి పడేయడానికీ వీల్లేదు. ఇక పార్టీల వాళ్లు కూడా ఈ సర్వేల పట్ల రకరకాలుగా స్పందిస్తూ ఉన్నారు. ఎవరికి అనుకూలంగా వాళ్లు స్పందిస్తున్నారు.ఇవన్నీ జగన్ చేయించిన సర్వేలు.. దొంగ సర్వేలు.. అని ఇప్పటికే అనేశాడు చంద్రబాబు. ఆయన ఆ మాట అనకుండా.. ఔను, నిజమే ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉంది, ఓడిపోబోతున్నాం.. అంటాడా? అనడు కదా! అయితే జగన్ చెప్పిన నంబర్లు వేయడానికి అక్కడ సర్వేలను వెల్లడిస్తున్నది సాక్షి వాళ్లు కాదు కదా. నిజంగా చెప్పాలంటే జగన్ కు మీడియా మేనేజ్ మెంట్ టెక్నిక్స్ శూన్యం!డబ్బులు ఇచ్చి అలా సర్వేలు వేయించుకునే థియరీని ఎవరైనా వెళ్లి జగన్ చెప్పినా..' దాంతో మన కొచ్చేదేంటబ్బా?' అనే ఎదురుప్రశ్న రానే వస్తుంది. మీడియా మేనేజ్ మెంట్ ఉద్ధండపిండం చంద్రబాబు నాయుడు. ఆయన కథ అయిపోయిందని ఇప్పుడు మీడియా వర్గాలే అంటున్నాయంటే ఇది గమనించాల్సిన అంశమే.ఒకవేళ జగన్ కోసం బీజేపీ వాళ్లు ఈ సర్వేలు వేయిస్తున్నారు.. అనేది పచ్చ పార్టీ వాళ్ల మరో వాదన. అసలుకు ఆ సర్వేల్లో బీజేపీకే నెగిటివ్ రిపోర్ట్ వస్తోంది. రిపబ్లిక్ టీవీ అయినా, టైమ్స్ నౌ అయినా.. బీజేపీకి పూర్తి మెజారిటీ ఇవ్వడం లేదు! బీజేపీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం లేదు.ఎన్డీయే రూపంలో కూడా అధికారం అందదు అని కుండబద్ధలు కొడుతున్నాయి ఆ చానళ్లు. రేపు ఎన్నికల తర్వాత వేరే పార్టీల కాళ్లూగడ్డాలు పట్టుకుంటే తప్ప కాషాయధారులు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు లేవని ఆ టీవీ చానళ్లు తేల్చేస్తున్నాయి. అలాంటప్పుడు.. జగన్ కోసం బీజేపీ వాళ్లు ఈ సర్వేలు వేయించారు అంటే అదో కామెడీ వాదనే అవుతుంది. ఇక ఈ సర్వే రిపోర్టులు అటు జనసైనికులను కూడా ఇబ్బంది పెడుతున్నాయి. పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అవుతాడు.. అనే మత్తులో ఉన్న వాళ్లకు ఇలాంటి సర్వేలు చాలా ఇబ్బంది పెడుతున్నాయి. జనసేనకు కనీసం ఒక్క ఎంపీ సీటు కూడా ఇవ్వడం లేదు! ఇండియాటుడే వాళ్లు అయినా, రిపబ్లిక్ టీవీ వాళ్లు అయినా, టైమ్స్ నౌ అయినా.. జనసేన ఒక్క ఎంపీ సీటు నెగ్గుతుందని కూడా చెప్పలేదు! దీంతో ఈ సర్వేలపై పవన్ భక్తులు ఫైర్ అవుతున్నారు. అయితే.. గమనించాల్సిన అంశాలు కొన్ని ఉన్నాయి. వెనుకటికి చిరంజీవి పార్టీ పెట్టినప్పుడు కూడా.. ఆయన పార్టీ కొంత మేర ఓట్ల శాతాన్ని, కొన్ని అసెంబ్లీ సీట్లను సంపాదించుకుంది. అయితే ఎక్కడా ఎంపీ సీటు నెగ్గలేదు! ప్రజారాజ్యానికి పరిమితంగా కలిగిన ఓటు బ్యాంకు అక్కడక్కడ అభ్యర్థులకు ఉన్న పట్టుతో కొన్ని ఎమ్మెల్యే సీట్లను నెగ్గేలా చేసింది కానీ, అల్లు అరవింద్ స్వయంగా పోటీచేసినా ఎంపీగా నెగ్గలేకపోయాడు. ప్రజారాజ్యం అలా లోక్ సభలోకి ఎంటర్ కాకుండానే కథ ముగించుకుంది. ప్రజారాజ్యానికే సాధ్యంకాని ఫీట్ పార్ట్ పొలిటీషియన్ పవన్ కల్యాణ్ కు ఎలా సాధ్యం అవుతుంది? అనేది చాలా మామూలుగా రేగే సందేహం. ప్రజారాజ్యం కోసం చిరంజీవి చాలా కష్టపడ్డాడు. అనేకమంది చిరు వెంట నడిచారు. నేతలు, ప్రజలు.. అయితే పవన్ కల్యాణ్ తీరు మాత్రం అలా ఏమీలేదు.

తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అఖండ విజయం సాధించడానికి ఆయన అమలుచేసిన సంక్షేమ పథకాలను ఇప్పుడు అంతా కాపీ కొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. భారీ ఎత్తున నీటిపారుదల ప్రాజెక్టులను ప్రారంభించినప్పటికీ.. సంక్షేమ ఫలాలు అందుకున్న ప్రజలు కృతజ్ఞత గా కేసీఆర్ ను మళ్లీ అందలం ఎక్కిం చారు. ఇవన్నీ గమనించిన చంద్ర బాబు సైతం ఇప్పుడు పింఛన్ మొత్తా న్ని రెండు వేల రూపాయలకు పెం చారు. డ్వాక్రా మహిళలకు నగదు సహాయంతో పాటు సెల్‌ఫోన్లు కూడా ఇస్తానని ప్రకటిం చారు. అంతేకా కుండా తెలంగాణ తర హాలో రైతులకు పెట్టుబడి సహాయం ఇవ్వాలని చంద్ర బాబు నిర్ణయించారు. అయితే చంద్ర బాబుతో పోలిస్తే కేసీఆర్ రాజకీ యంగా బాగా అధ్యయనం చేయ డంలో దిట్ట. ప్రజల మనోగతాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకుని ముందుకు సాగు తారు. తెలంగాణ సమాజాన్నే కాదు ఏపీ ప్రజల మనోగతాన్ని కూడా ఆయన అధ్యయనం చేశారు. బలాలు, బలహీ నతల గురించి ఆయనకు బాగా తెలుసు. ఈ కారణంగానే ఏపీ రాజకీయాలలో ప్రత్యక్షంగా పాల్గొనడానికి కూడా ఆయన సిద్ధపడుతున్నారు. జగన్మోహన్‌రెడ్డికి మద్దతుగా ఏపీ రాజకీయాలలో కేసీఆర్ కలు గజేసుకోవడం ద్వారా అత్యధిక ఎంపి సీట్లు సాధిస్తే పట్టు బిగించవచ్చు న్నది కెసిఆర్ తాజారాజకీయ వ్యూహంగా ఉంది. ఏపీలో కులాల ప్రభావం ఎక్కువ కనుక కేసీఆర్ అందుకు అనుగుణంగా కార్యాచరణ మొదలుపె ట్టారు. తెలుగు దేశం పార్టీకి మొదటి నుంచీ అండగా ఉంటూ వస్తున్న బీసీలను వశం చేసుకో వడానికి చూస్తున్నారు. దీంతో ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు కూడా రానున్న ఎన్నికలలో బిసిలను నమ్ముకున్నారు. ప్రస్తుతానికి పవన్ కల్యాణ్ ఒంటరి పోరుకే సిద్ధదుతున్నారు.

పక్క రాష్ట్రంపై కేసీఆర్ కన్ను...!!

లోక్‌సభ ఎన్నికలు తరుముకు వస్తున్న వేళ ప్రస్తుత ప్రధాని మోడీకి గడ్డుకాలం తప్పదని సర్వేలు చెబుతున్న వేళ, కేంద్రంలో కీలక భూమిక పోషించాలని తెలంగాణ సిఎం కెసిఆర్ పట్టుదలగా ఉన్నారు. బిజెపి, కాంగ్రెస్‌లకు వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీల ప్రాబల్యంలో కేంద్రంలో అధికారం ఉండాలని భావిస్తున్నారు. రాష్ట్రాలపై వివక్ష పోయి సరికొత్త రాజకీయాలు సాధించాలన్న ప్రబల లక్ష్యంతో సాగు తున్నారు. అందుకే వచ్చే లోక్‌సభ ఎన్నికలను కీలకంగా భావిస్తున్నారు. తెలంగాణలో 17 స్థానాల్లో 16 గెలవాలన్న పట్టుదలతో ఉన్నారు. అంతేగాకుండా ఎపిలో కూడా జగన్ లేదా పవన్ కళ్యాణ్ ద్వారా అక్కడా రాజకీయాలు నెరపడం ద్వారా తెలుగు రాష్ట్రాల నుంచి అత్యధిక ఎంపి స్థానాలు దక్కించుకోవాలని చూస్తున్నారు. అలాగే ఎపి సిఎం చంద్రబాబు నాయుడు కూడా కాంగ్రెస్ నేతృత్వంలో యూపిఎ కూటమి ద్వారా పట్టు సాధించాలని చూస్తున్నారు. మోడీపై వ్యతిరేకతతో ఉన్న చంద్రబాబు నాయుడు అందుకు తగ్గట్లుగా రాజకీయాలు నెరపుతున్నారు. దేశంలో వివిధ రాష్ట్రాల నేతలను కలుస్తూ కూటమి బలోపేతం చేస్తున్నారు. రాష్ట్రంలో తన ప్రత్యర్థులు నలువైపుల నుంచి చుట్టుముట్టడానికి సిద్ధంగా ఉన్నందున.. సంక్షేమ అస్త్రాలకు చంద్రబాబు పదును పెడుతున్నారు. రాష్ట్రంలోనే కాదు దేశ రాజకీయాలలో కూడా ఇవ్వాళ సంక్షేమమే ప్రధాన ఎన్నికల ఎజెండాగా మారిపోయింది. రైతులకు రుణమాఫీ వంటి వాటిని తీవ్రంగా వ్యతిరేకించిన ప్రధాని మోదీ కూడా ఇప్పుడు రైతులకు ఏదో ఒక పథకం ప్రవేశపెట్టడానికి యోచన చేస్తున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అఖండ విజయం సాధించడానికి ఆయన అమలుచేసిన సంక్షేమ పథకాలను ఇప్పుడు అంతా కాపీ కొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. భారీ ఎత్తున నీటిపారుదల ప్రాజెక్టులను ప్రారంభించినప్పటికీ.. సంక్షేమ ఫలాలు అందుకున్న ప్రజలు కృతజ్ఞతగా కేసీఆర్‌ను మళ్లీ అందలం ఎక్కించారు. ఇవన్నీ గమనించిన చంద్రబాబు సైతం ఇప్పుడు పింఛన్ మొత్తాన్ని రెండు వేల రూపాయలకు పెంచారు. డ్వాక్రా మహిళలకు నగదు సహాయంతో పాటు సెల్‌ఫోన్లు కూడా ఇస్తానని ప్రకటించారు. అంతేకాకుండా తెలంగాణ తరహాలో రైతులకు పెట్టుబడి సహాయం ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. అయితే చంద్రబాబుతో పోలిస్తే కేసీఆర్ రాజకీయంగా బాగా అధ్యయనం చేయడంలో దిట్ట. ప్రజల మనోగతాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని ముందుకు సాగుతారు. తెలంగాణ సమాజాన్నే కాదు ఏపీ ప్రజల మనోగతాన్ని కూడా ఆయన అధ్యయనం చేశారు. బలాలు, బలహీనతల గురించి ఆయనకు బాగా తెలుసు. ఈ కారణంగానే ఏపీ రాజకీయాలలో ప్రత్యక్షంగా పాల్గొనడానికి కూడా ఆయన సిద్ధపడుతున్నారు. జగన్మోహన్‌రెడ్డికి మద్దతుగా ఏపీ రాజకీయాలలో కేసీఆర్ కలుగజేసుకోవడం ద్వారా అత్యధిక ఎంపి సీట్లు సాధిస్తే పట్టు బిగించవచ్చన్నది కెసిఆర్ తాజారాజకీయ వ్యూహంగా ఉంది. ఏపీలో కులాల ప్రభావం ఎక్కువ కనుక కేసీఆర్ అందుకు అనుగుణంగా కార్యాచరణ మొదలుపెట్టారు. తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచీ అండగా ఉంటూ వస్తున్న బీసీలను వశం చేసుకోవడానికి చూస్తున్నారు. దీంతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా రానున్న ఎన్నికలలో బిసిలను నమ్ముకున్నారు. ప్రస్తుతానికి పవన్ కల్యాణ్ ఒంటరి పోరుకే సిద్దదుతున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని కలిసి రాష్ట్రంలో



పొత్తుల వల్ల ప్రయోజనం ఉండకపోవచ్చునని వివరించినట్టు, దానికి అనుగుణంగానే పిసిసి కూడా ఎపిలో ఒంటరి పోరుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ప్రకటించింది. రాహుల్‌గాంధీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు సొంతంగానే ఎన్నికలకు వెళ్లవలసిందిగా ఆదేశించారని పిసిసి చీఫ్ రఘువీరా కూడా ప్రకటించారు. కేంద్రంలో తాను అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తానని రాహుల్‌గాంధీ ప్రకటించిన తర్వాత ఏపీలో కాంగ్రెస్ పార్టీ కొంచెం పుంజుకున్నట్టు కనిపించింది. అయితే కాంగ్రెస్ పార్టీని బలపరచడానికి మాత్రం సుముఖంగా లేరు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో చతుర్ముఖ పోటీ జరుగుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది. అయితే కొత్తగా పుట్టుకుని వచ్చిన జనసేన కమ్యూనిస్టులతో కలసి పోరాటం చేయాలని నిర్ణయించింది. దీంతో వచ్చే ఎన్నికల్లో పవన్‌కల్యాణ్ ఎన్నికలలో ఏ మేరకు ప్రభావం చూపుతారో తెలియదు. చతుర్ముఖ పోటీ వల్ల ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోయే ప్రమాదం ఉందన్న ఆందోళన అన్ని పార్టీల నాయకులలో నెలకొన్నది. ఇకపోతే జగన్మోహన్‌రెడ్డికి ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా చెప్పాలి. అందుకే వివిధ వర్గాలను కూడగట్టుకునే ప్రయత్నంలో కెసిఆర్ అండ దొరకడంతో కొంత ధీమాగా ఉన్నారు.

ఏపీలో జగన్మో హన్‌రెడ్డి విజయం కేసీఆర్‌కు కూడా అంతే ముఖ్యం. రాజకీయ వ్యూహరచనలో దిట్టగా పేరున్న కేసీఆర్.. ఇప్పుడు ఏపీలో చంద్రబాబు వ్యూహాలకు విరుగుడుగా చేపట్టవలసిన ప్రతివ్యూహాల గురించి ఆలోచనచేస్తు న్నారు. తన వ్యూహాలు తెలిసిని కేసీఆర్, ప్రత్యర్థి జగన్‌కు అండగా నిలవడంతో వచ్చే ఎన్నికలలో గెలుపు కోసం చంద్రబాబునాయుడు తంటాలు పడకతప్పదు. అందుకే వివిధ వర్గాలకు తాయిలాలు ప్రకటిస్తున్నారు. డ్వాక్రా మహిళలను పెద్ద ఎత్తున ఆకట్టుకునే ప్రయత్నం చేపట్టారు. అలాగే బిసిలు దూరం కాకుండా వ్యూహాలు రచిస్తున్నారు. తన వ్యూహాలను, ప్రణాళికలను అమలు చేయడానికి లోకేశ్‌తో పాటు మంత్రులను ఇప్పటి నుంచే రంగంలోకి దింపారు. ఎన్నికలు సమీపించేసరికి ఇప్పుడు చంద్రబాబునాయుడు పార్టీ వ్యవహారాలపై కొంత కాలంగా దృష్టి కేంద్రీకరిస్తున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టి ఇప్పుడు ఎపిపై పెట్టడంతో అందుకు అనుగుణంగా వ్యూహాలను మార్చుకోకుంటే బాబు నిలదొక్కుకోవడం కష్టం.

పరమాత్మ

మనిషి మనసులో ప్రశ్న మొలిస్తే, ఆ వెంటనే జవాబు కోసం వెతుకులాట మొదలవుతుంది. అతడి ప్రయత్నం కొనసాగుతున్నకొద్దీ, ఆత్మను ఆవరించి ఉన్న 'జడత్వం' అనే ముసుగు తొలగిపోతుంది. దాని స్థానంలో చేతనత్వం చోటుచేసుకుంటుంది. ఆ సాధకుడు ఆధ్యాత్మిక మార్గానికి మళ్లుతాడు. అతడు కచ్చితంగా భక్తుడిగా మారతాడు. భక్తిమార్గంలో వినిపించే పదం 'ఎవడు'. ఆ మూడక్షరాల మాటలోనే ఎన్నో భావాలు ఇమిడి ఉన్నా యి. అందులో అమాయకత్వం ఉంది. గడుసుతనమూ కనిపిస్తుంది. తెలిసిన తత్వంతో పాటు తెలియనితనం సైతం దాగి ఉంటుంది. 'ఎవడు' అని పలికే తీరును బట్టి, లోపలి భావం ప్రశ్నగానే కాక జవాబుగా కూడా పనిచేస్తుంది. అందుకే ఆ పదం పోతన మహాకవికి ఎంతో అభిమానపాత్రమై నిలిచింది. ఆ ఒక్క పదమే ఆయువుపట్టు అనిపించేలా, దాన్ని ఆయన పలు సందర్భాల్లో, అర్థాల్లో వాడాడు. అదీ ఆ సహజ కవి దూరదృష్టి! కేనోపనిషత్తు, ప్రశ్నోపనిషత్తు చేసిన పనీ అదే! వాటిని సామాన్యులు ఉన్నపళంగా చదవలేరు. ఒకవేళ చదివినా, వారికి ఉపనిషత్తులు అప్పటికప్పుడు అవగతం కాకపోవచ్చు. అలాంటివారికీ ఉపనిషత్స్ఫురణ కలిగే విధంగా, పోతనామాత్యుడు 'ఎవడు' పద ప్రయోగాన్ని వివిధ రూపాల్లో చేశాడు.

భారతం, భాగవతం- రెండింటినీ వ్యాసుడే సంస్కృతంలో రచించాడు. భాగవతానికి పోతన అనువాద పటిమ- దాన్ని ఆయనే రాశాడన్నంత పేరు సంపాదించిపెట్టింది. వ్యాస భారతంలోని ఆనుశాసనిక పర్వం 149వ అధ్యాయంలో విష్ణు సహస్ర నామాలు న్నాయి. భీష్ముడు వాటిని యుధిష్ఠిరుడికి ఉపదేశించా డంటారు. ఆ పేర్ల గొప్పతనాన్ని గురించి వివరిస్తూ 'ఎవరి నామాన్ని ఉచ్చరిస్తే సంసార బంధనాలన్నీ తొలగిపోతాయో...' అంటాడు వ్యాసుడు. ఆయన మీద భక్తిభావం గల పోతన- భాగవతంలోనిది కాకపోయినా తన అనువాద ప్రారంభంలో 'ఎవరి అవతారం అన్ని ప్రాణులకీ సుఖాన్ని కలగజేస్తుందో, ఎవరి శుభనామం తలిస్తే అందరి సంసార బంధనాలూ తొలగిపోతాయో, ఎవరి చరితను హృదయంలోకి చేరిస్తే మృత్యుభయం ఉండదో...' అని రాశాడు. అక్కడ పరమాత్మ, భగవంతుడు వంటి పదాలు ఉపయోగిం చకుండా 'ఎవరి' పదాన్ని ప్రయోగించడంలోనే గొప్ప ఆంతర్యముంది. భగవంతుడు గొప్పవాడని కొందరు నమ్ముతారు. మరికొందరు- మానవమాత్రుడే గొప్ప అని తలుస్తారు. ఇంకొందరు వేరొకర్ని విశ్వసిస్తారు. ఎవరు అనే పదప్రయోగంతో పోతన- ఎవరికి నచ్చిన వారిని వారు ఆ స్థానంలో ఊహించుకునే స్వేచ్ఛని చ్చాడు. అదే సందర్భంలో ఆయన గడుసుదనమూ ప్రస్ఫుటమవుతుంది. జరిగేవన్నీ చెప్పి, ఆ 'ఎవరో' అనేది స్పష్టంగా చెప్పకుండా వదిలేస్తే...'ఇంతకీ ఎవ రది' అని అందరి మనసుల్లోనూ ఒకే ప్రశ్న అంకురి స్తుంది. అలాంటివాడి కోసమే అన్వేషణ సాగుతుంది. ఆ ప్రయత్నంలో వివరం తెలుసుకున్నవారే ముక్తులవు తారు. ఆ ప్రయత్నాన్ని వారికే వదిలేశాడాయన! అష్టమ స్కందంలో 'ఈ జగత్తు ఎవరి వల్ల జని స్తోందో, ఎవరి అధీనంలో ఉందో, ఎవరి కారణంగా నశిస్తున్నదో...' అంటాడు పోతన. సృష్టికి మూలకార ణం ఎవరో, ఆది మధ్య అంతం లేనివారెవరో, అన్నీ తామే అయిన వారెవరో... అంటూ వర్ణిస్తాడు. అలాం టి ఆత్మభవుడై (తనంత తాను జన్మించి)న పరమాత్మను శరణు వేడుతున్నాను' అంటాడాయన. భక్తుల్లో అలా ఉత్కంఠ పెంచుతూ, 'ఇన్ని లక్షణాలున్నవాడు పరమాత్మ ఒక్కడే' అని జవాబు చెబుతాడు. ఎక్కువ ఎవరూ లేరన్నంతగా అన్నిసార్లూ ముక్తాయిస్తాడు.


ఆమె పాత్రను అర్థం చేసుకోవాలి!

ఆధునిక సమాజంలో నిజ మైన సమానత్వాన్ని సాధించడా నికి, దేశాభి వృద్ధికి పునాది వేసి, చరిత్రలో నిలిచిన మహి ళల పాత్రను నేటి తరానికి అందిం చాలి. ఈ ఉద్దేశ్యంతోనే ఓ తల్లి తన కూతురి కోసం చేస్తున్న ప్రయత్నం ఇది.



అత్యంత ప్రభావశీల, ఆద ర్శమైన మహిళలు మన దేశం లో ఎందుకుం డరమ్మా అని ఓ ఏడేండ్ల పాప తన తల్లిని అడి గిన ప్రశ్నకు ఆ తల్లి చలించిపో యింది. మన దేశంలో గొప్ప మహిళల గురించి ఈ తరానికి ఎలా తెలియాలి అని ఆలోచించింది. అధ్యయనం చేసింది. పుస్తకాలను, వ్యాసాలను, బొమ్మలను సేకరించింది. ఉమెన్ ఇన్ సైన్స్, గుడ్‌నైట్‌స్టోరీస్ ఫర్ రెబెల్ గర్ల్స్, రెబల్ లేడీస్ హు రాక్డ్‌ద వరల్డ్ వంటి పుస్తకాలను సేకరించింది. వాటిని పూర్తిగా చదివి తన కూతురికి వివరించింది. ఇలాంటి పుస్తకాలను పిల్లలు చదవా లనుకుంది. ప్రభావశీలురైన మహిళల పెయింటిం గ్‌లు, డాక్యుమెంటరీలు, సూక్తులు సేకరించి పిల్లలతో వల్లె వేయించింది. సెలవుల రోజుల్లో వాటితోనే గడిపింది. డాక్టర్ వర్దన శివ, సావిత్రి బాయి, కేసర్బి కేర్కర్, థెస్సి థామ్సన్, శకుంతలాదేవి, మందాకిని, బేగం హజ్రత్ వంటి మహిళల చిత్రాలతో ఆమె కూతురికి అవగాహన కల్పించింది. ఇలా తన ప్రాజెక్ట్‌ను కొనసాగిస్తున్నది. భారతదేశంలో మహిళల గొప్పతనాన్ని నేటి పిల్లలకు వివరించాలనే లక్ష్యంతో ఆమె ముందుకు సాగుతున్నది.

చరిత్రలో ఈరోజు -ఫిబ్రవరి 2



1863 : ప్రముఖ తెలుగు రచయిత కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి జననం.

1902 : భారత స్వాతంత్ర్య సమరయోధుడు మోటూరి సత్యనారాయణ జననం.

1925 : ప్రముఖ సాహితీకారుడు తిమ్మావజ్ఝల కోదండ రామయ్య జననం.

1927 : ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రముఖ ఐ.సి.ఎస్. అధికారి సి. ఆర్. కృష్ణస్వామిరావు జననం.

1970 : ప్రముఖ బ్రిటీషు తత్త్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ మరణం.

1971 : ఒంగోలు జిల్లా ఏర్పాటయింది. తరువాత దీని పేరును ప్రకాశం జిల్లాగా మార్చారు.

1978 : ప్రముఖ కవి,రచయిత, మొదటి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత జీ శంకర కురుప్ మరణం.

1985 : శ్రీలంకకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు ఉపుల్ తరంగ జననం.

2012 : తెలుగు సినిమా నిర్మాత, రచయిత అట్లూరి పుండరీకాక్షయ్య మరణం. అట్లూరి పుండరీకాక్షయ్య (ఆగష్టు 19, 1925 – ఫిబ్రవరి 2, 2012), తెలుగు సినిమా నిర్మాత, రచయిత మరియు నటుడు. ఎన్.టి.ఆర్ తో కలిసి "నేషనల్ ఆర్ట్ థియేటర్" స్థాపించి నాటకాలు వేసిన అనుభవం ఆయనకుంది. మహామంత్రి తిమ్మరుసు, శ్రీకృష్ణావతారం, భలేతమ్ముడు, మనుషుల్లో దేవుడు, ఆరాధన లాంటి విజయవంతమైన చిత్రాలు నిర్మించాడు. మహమ్మద్ రఫీని తెలుగు శ్రోతలకు దగ్గరైంది ఈయన సినిమాల ద్వారానే. కర్తవ్యం సినిమాలో విలన్‌గా నటుడిగా తెరమీదకు వచ్చాడు. ఆయన కృష్ణా జిల్లా కైకలూరు దగ్గరున్న మెకాసా కలవపూడిలో ఆగస్టు 19, 1925లో పుట్టాడు. ఐదవ తరగతి వరకు అక్కడే చదివాడు. తరువాత వాళ్ళ తండ్రి బెజవాడకు మకాం మార్చడంతో నాన్నకు సహాయంగా ఉండాలని 8వ తరగతితో చదువు ఆపేశాడు. ప్రహ్లాద సినిమాలో మొట్టమొదటిసారిగా నటించాడు. తరువాత వాళ్ళ మామయ్య రైస్ మిల్లులో అకౌంట్లను చూసే పనిలో కుదురుకుని అప్పుడప్పుడు నాటకాలు వేస్తుండేవాడు. అక్కడే ఎన్.టి.ఆర్తో పరిచయం ఏర్పడింది. తరువాత రామారావు సినిమాల్లో వేషాల కోసం మద్రాసుకు వెళ్ళడంతో ఆయన తమ్ముడు త్రివిక్రమరావుతో కలిసి నేషనల్ ఆర్ట్స్ నిర్వహించేవాడు. 1951 లో రామారావు పిలుపు మేరకు మద్రాసుకు వెళ్ళాడు. అప్పటికే రామారావు నటుడిగా నిలదొక్కుకొని ఉన్నాడు. ఈయన్ను తీసుకెళ్ళి చక్రపాణికి అప్పగించాడు. అలా విజయా సంస్థలో వంద రూపాయల జీతంతో పనిలో చేరాడు. ఒక రోజు రామారావు వచ్చి తను ఒక కంపెనీ ప్రారంభిస్తున్నాననీ, అందుకు ఆయన్ను ప్రొడక్షన్ కంట్రోలర్ గా ఉండమని కోరాడు.

దిన ఫలాలు

శనివారం 2-2-2019

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మీ ప్రతిభ వెలుగులోకి వస్తుంది. విలువైన వస్తువులు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. యత్న కార్య సిద్ధి.

వృషభం: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. చిన్ననాటి మిత్రులతో సంతోషంగా గడుపుతారు. తండ్రి నుంచి ఆస్తిలాభం పొందుతారు. బంధువులతో సంతోషంగా గడుపుతారు.

మిథునం: బంధువులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. కుటుంబసభ్యుల నుంచి కీలక సమాచారం అందుతుంది. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కర్కాటకం: చేపట్టిన పనిలో ఎదురైన ఆటంకాలను అధగమించి ముందుకు సాగుతారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

సింహ: కొత్త మిత్రులతో పరిచయాలు పెరుగుతాయి. దూర ప్రాంతాల నుంచి ఆసక్తికరమైన సమాచారం అందుతుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు.

కన్య: దూరపు బంధవులను కలుసుకుంటారు. మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. వివాదాల నుంచి బయటపడతారు. శ్రమకు తగిన ఫలితం కనిపిస్తుంది. కొత్త విషయాలను గ్రహిస్తారు.

తుల: చేపట్టిన పనిలో జాప్యం జరిగినా చివరకు పూర్తిచేస్తారు. దీర్ఘకాలిక సమస్యల నుంచి బయటపడతారు. బాధ్యతలు పెరుగుతాయి. ఎదురైన ఒత్తిడులు, ఆటంకాలు తొలగిపోతాయి.

వృశ్చికం: ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. ప్రయాణాలలో కొత్త మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్య సమస్యల నుంచి బయటపడతారు. స్వల్ప మార్పులు ఉంటాయి.

ధనుస్సు: దూర ప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుతుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు. కార్య జయం ఉంది. ఆప్తులతో ఆనందంగా గడుపుతారు. ప్రోత్సాహం లభిస్తుంది.

మకరం: బంధువులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. కుటుంబసభ్యులతో సంతోషంగా గడుపు తారు. శుభ వార్తలు వింటారు. షేర్లు, స్థిరాస్తి విక్రయాలు అనుకూలిస్తాయి.

కుంభం: మిత్రుల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. సన్నిహితుల నుంచి ధనలాభం పొందుతారు. వృత్తి, వ్యాపారాలను విస్తరిస్తారు.

మీనం: సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. ముఖ్యమైన వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. ఆప్తుల నుంచి శుభవార్తలు వింటారు.

మహాభారతం

ధర్మరాజు కోపం! అర్జునుని శపథం

కర్ణుని వీరవిహారాన్ని తట్టుకోలేక పలాయనం చిత్తగించాడు ధర్మరాజు. యుద్ధరంగంలో కనబడకుండా పోయాడు. ధర్మరాజు కనిపించకపోయేసరికి అనేక అనుమానాలతో అతని శిబిరానికి చేరుకున్నారు కృష్ణార్జునులు. తన శిబిరంలోకి వారు ప్రవేశించడాన్ని శుభసూచికంగా తలచాడు ధర్మరాజు."కర్ణుడు మరణించాడా? ఆ మాట చెప్పడానికేనా మీరిప్పుడు ఇక్కడకు వచ్చింది" అనడిగాడు."పదమూడేళ్ళుగా ఆ కర్ణుని నిర్జించడం ఎలా అన్నది ఆలోచిస్తూ వచ్చాను. కర్ణ భయం దివారాత్రాలు నన్నొదిలిపెట్టలేదు. నా గుండెల్లో నిద్రపోతున్నాడా కర్ణుడు. అలాంటి కర్ణుణ్ణి...అర్జునా! నువ్వు నిర్జించావంటే ఆనందంగా ఉంది" అన్నాడు ధర్మరాజు."అర్జునా! క్షణంలో నిన్ను నిర్జిస్తానని పదేపదే దుర్యోధనుని ముందు ప్రగల్భాలు పలికాడా కర్ణుడు. ఇప్పుడేమయ్యాడు. శవమై కురుక్షేత్ర రక్తధారల్లో తేలుతున్నాడు. అంతేనా" అడిగాడు మళ్ళీ."ఆ హీనవంశసంజాతుడు, ఆ సూతకుమారుడు నిండుసభలో పాంచాలిని ఎన్నెన్నో మాటలన్నాడు! ఎంతగానో అవమానించాడు! ఆ అవమానానికి తగిన ప్రతీకారం తీర్చుకున్నావు కదా! నాకు కావాల్సిందదే" అన్నాడు ధర్మరాజు."చెప్పు! కర్ణుణ్ణి ఎలా ఎదుర్కొన్నావు? వాడి శిరస్సును నేలపై ఎలా పడగొట్టావు" అర్జుని చేతులందుకుని అతని కళ్ళల్లోకి చూస్తూ అడిగాడు ధర్మరాజు. అర్జునుని కళ్ళల్లో తన ప్రశ్నలకు సమాధానం కనిపించకపోయేసరికి అనుమానంగా అతన్ని చూశాడు."కర్ణుడు అంతమయ్యాడా లేదా" అడిగాడు గట్టిగా."లేదు ధర్మనందనా! అతనింకా జీవించే ఉన్నాడు" అన్నాడు అర్జునుడు మెల్లిగా."మరిక్కడకు మీరెందుకు వచ్చినట్టు" అడిగాడు ధర్మరాజు.ఎందుకొచ్చిందీ వివరంగా చెప్పేడు అర్జునుడు. తర్వాత ఇలా అన్నాడు."మీరు క్షేమంగా ఉన్నారు. చాలు! ఇక ఇప్పుడు చూడండి! కర్ణుని అంతు చూస్తాను. అతని తల ముక్కముక్కలు చేస్తాను. అనుమతివ్వండి. వెళ్ళివస్తాను"కర్ణుడింకా మరణించలేదు. బతికే ఉన్నాడు. యుద్ధరంగంలో అతనికి ఎదురులేకుండా పోతోందని తెలుసుకున్న ధర్మరాజు బాధగా పెద్దకేక పెట్టాడు.

దగ్గరలో ఉన్న ఫలపుష్పాదులతో ఉన్న పళ్ళెరాన్ని కాలితో తన్నాడు. కన్నింతా గుడ్డింతా చేసుకుని అర్జునుని



మీద నిప్పులు కక్కాడు."యుద్ధరంగంలో శత్రువులను ఎదుర్కొంటూ అటూ ఇటూ పరుగులు తీయొచ్చేమోగాని పలాయనం చిత్తగించి ఇలా శిబిరాల్లో తలదాచుకోకూడదు. ఈ సిగ్గుమాలిన పని నేనొక్కణ్ణే చేశాననుకున్నాను. నువ్వు కూడా చేశావిప్పుడు. నీతో పాటు ఈ కృష్ణుడు కూడా చేసినట్టే లెక్క.

ఛీ! యుద్ధరంగ పునఃప్రవేశానికి నీకు అనుమతి కావాలా? వద్దు! ఎందుకొచ్చిన యుద్ధం. యుద్ధం మనకొద్దు! అందరం మళ్ళీ హాయిగా అరణ్యా లకు పోదాం. లేదంటే దుర్యోధనుడు చెప్పినట్టుగా విం టూ అతని పాదాలనంటి పడి ఉందాం" అన్నాడు ధర్మరాజు."కర్ణుని అంతు నేను చూస్తానని నువ్వంటేనే కదా, యుద్ధానికి నేను ఒప్పుకున్నది. ఈ మాట సాక్షాత్తూ ఈ శ్రీకృష్ణుని ముందే కదా నువ్వన్నావు. ఇప్పుడు అతని అంతు చూడకుండా ఇలా శిబిరానికి తరలి వచ్చావంటే నిన్నేమనాలి""దేవతలు ప్రసాదించిన గుర్రాలున్నాయి. రథం ఉంది. ఆ పైన కపికేతనం ఉంది. తాటి చెట్టులా అంత పొడవున గాండీవం ఉంది. శ్రీకృష్ణుని సారథ్యం ఉంది. ఇన్ని ఉండి కూడా నువ్వు కర్ణుని ఏం చెయ్యలేక పోయావంటే...పైగా పరిగెత్తుకొచ్చి శిబిరంలో తల దాచుకున్నావంటే...నిన్నేమనాలి?

పదే పదే నిన్నని లాభం లేదు. ఆనాడు దుర్యోధనుడు అననే అన్నాడు. యుద్ధరం గంలో కర్ణుని చూసిన వెంటనే అర్జునుడు పరుగుదీస్తాడని. విన్నానా? వినలేదు. ఇప్పుడు దానికి ఫలితం అనుభవిస్తు న్నాను" అన్నాడు ధర్మరాజు. తలపట్టుకున్నాడు. అంతలోనే మళ్ళీ విరుచుకుపడ్డాడిలా. "మహాయోధులు అభిమన్యుడు, ఘటోత్కచుడు పాపం మరణించారు. మరణించకుండా ఉం టే బాగుండేది. నాకీ దుస్థితి తప్పేది. సరే! ఇప్పటికీ మించి పోయింది లేదు. ఒక పని చెయ్ అర్జునా! నీ గాండీవాన్ని కృష్ణునికిచ్చి, నువ్వు అతనికి సారథివై రథాన్ని నడుపు. అప్పు డయినా ఫలితం ఉంటుందేమో చూద్దాం.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి

విశాఖపట్నం
శనివారం 2-2-2019

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలి

వచ్చే ఎన్నికలలో బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి: పాక్షికంగా బంద్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: గత ఎన్నికల ముందు దేశ ప్రధాని మోదీ తిరుపతి వెంకన్నసాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రాష్ట్రానికి అన్యాయం చేశారని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు అన్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు ఆధ్వర్యంలో సమైక్య ఆంధ్ర సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర బంద్‌కు ఇచ్చిన పిలుపు మేరకు టీడీపీ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటయిన కార్యక్రమంలో బుద్ధ నాగజగదీశ్వరరావు, డాక్టర్ కేకేవీఏ నారాయణరావులు మాట్లాడుతూ రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీ పార్టీ వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పవలసిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్ర విభజన జరిగాక లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం సహకరించనప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ముందుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. విశాఖకు రైల్వేజోన్ ఇవ్వాలని చట్టంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తుందని జగదీష్, నారాయణరావులు అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నెహ్రూచౌక్ జంక్షన్ నుంచి ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అవంతి సోదరుడు మహేష్, అర్బన్ జిల్లా టీడీపీ



నల్లబ్యాడ్జీలతో పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, డాక్టర్ సత్యవతి, తాకాశి ఉమామహేశ్వరరావు (బాబు), కొణతాల వెంకటరావు, గుత్తా ప్రభాకర్‌చౌదరి, కొణతాల నూకునాయుడు, కొణతాల రత్నకుమారి, బోడి వెంకటరావు, దాడి జగన్, మళ్ల సత్యనారాయణ, బొడ్డేడ మురళీ, పట్టణ బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు పొలిమేర నాయుడు, కోట్ని రామకృష్ణ, ఎంపీటీసీ మళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో...

కాంగ్రెస్‌పార్టీ నాయకులు పరుచూరి భాస్కరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నెహ్రూచౌక్ జంక్షన్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మానవహారంగా ఏర్పడి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇస్తామని భాస్కరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రొంగలి శ్రీరామ్మూర్తి, పావాడ కామరాజు, గెంజి సత్యారావు, గొల్లవిల్లి కోటేశ్వరరావు, బోయిన రమణమూర్తి పాల్గొన్నారు.

సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో...

సీపీఐపార్టీ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నయవంచన నశించాలని, విభజన హామీల ప్రకారం విశాఖకు రైల్వేజోన్, ఉత్తరాంధ్ర అభివృద్ధికి నిధులు కేటాయిం చాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వైఎన్ భద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోన లక్ష్మణ్, కోరిబిల్లి శంకరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ ఆందోళనలో కనిశెట్టి సురేష్‌బాబు, కర్రి వెంకునాయుడు, బొడ్డేడ అప్పారావు, బొట్టా చిన్ని యాదవ్, కనిశెట్టి సురేష్, ఆళ్ల ప్రవీణ్, సూదికొండ మాణిక్యాలరావు, ఐఆర్ గంగాధర్, తుట్టా రమణ, ఎగ్గాడ భాస్కరరావు, సీపీఎంపార్టీ నాయకులు ఎ.బాలకృష్ణ, కర్రి అప్పారావు, పెంటకోట జగన్నాథం పాల్గొన్నారు.

బంద్ సందర్భంగా బందోబస్తు...

బంద్ సందర్భంగా పట్టణ సీఐ తాతారావు ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటల నుంచి గట్టి పోలీసు బందోబస్తును నిర్వహించారు. బస్సులకు అడ్డంగా ఉన్న కాంగ్రెస్, సీపీఐపార్టీలకు చెందిన 41 మందిని అరెస్టు చేసి వ్యక్తిగత పూచీకత్తిపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు అప్పన్న, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



బంద్ సందర్భంగా మూసివేసిన షాపులు

పరవాడలో... రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలను కోరుతూ పరవాడ మండలం సినిమా హాలు కూడలి వద్ద, పరవాడ సంతబయలు సెంటర్‌లో స్థానిక టీడీపీ పెందుర్తి ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు, ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జెడ్పీటీసీ పైలా జగన్నాధరావు ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు అని, ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలు చేయకుండా కేంద్రం మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధంశెట్టి నీలబాబు, పరవాడ టీడీపీ నాయకులు పైలా రామచంద్రరావు, రెడ్డి శ్రీనివాసరావు, రథాల సన్యాసిరావు, టీడీపీ మండలపార్టీ అధ్యక్షుడు బొండా సన్నిదేముడు, గొర్లి కనకారావు, ఇంథల కొండలరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

కశింకోటలో.. ప్రత్యేక హెూదా సాధన సమితి పిలుపుమేరకు శుక్రవారం రాష్ట్రమంతా ప్రత్యేక హెూదాకు బంద్ నిర్వహిస్తే మండంలోని వ్యాపారులు, ఉద్యోగులు, పలు సంస్థలు యధావిధిగా విధులు నిర్వహించారు. వ్యాపారస్తులు ఎక్కడా కూడా కనీసం ప్రత్యేక హెూదా ఉద్యమాన్ని పట్టించుకోకుండా సానుభూతికైనా ఒక్క రోజు వ్యాపారం మానుకొని హెూదాపై ఉద్యమం చేస్తే బాగుండేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలలో విధులు కూడా యధావిధిగా కొనసాగాయి. కశింకోటలో మాత్రం వామపక్షాలు ఎక్కడా కూడా బంద్‌లో పాల్గొనకపోవడంతో వ్యాపారస్తులు తమ వ్యాపారకార్యకలాపాలను కొనసాగించారు. కశింకోట ఒక్క కాంగ్రెస్‌పార్టీయే బంద్‌కు పిలుపునిచ్చినా ఎవరూ సహకరించలేదు. ప్రత్యేక హెూదా బంద్‌లో కాంగ్రెస్‌పార్టీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కత్తెర శ్రీధర్, మళ్లపురెడ్డి కోటేశ్వరరావు, సూరిశెట్టి ఆది సూరి అప్పారావు, దొడ్డి రాము, మంత్రి సత్యనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో.. స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం సీఐటీయూ, సిపిఎం ఆధ్వర్యంలో విభజన చట్టంలోనే హామీలు అమలు చేయడంతో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ప్రత్యేక ప్యాకేజీ ప్రత్యేక రైల్వే జోన్ కల్పించాలని జిల్లా కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీ పాల్గొని ప్రదర్శనలు, మోడీ డౌన్ డౌన్ నినాదాలతో విద్యార్థులతో కలిసి శుక్రవారం అచ్యుతాపురం కూడలి వద్ద నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సోమినాయుడు, జి రాములమ్మ, బుద్ధ రంగారావు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రాష్ట్ర బంద్‌కు భాజాపా, వైకాపా, జనసేన దూరంగా ఉన్నాయి.

మల్కాపురంలో బంద్ ప్రశాంతం.. మల్కాపురం 49 వార్డులో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న బంద్‌ను శుక్రవారం తెల్లవారుజాము నుండి మల్కాపురం ప్రధాన రహదారి వద్ద ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక హెూదా విభజన హామీ సాధన సమితి అధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక హెూదా నినాదాలతో బంద్ ప్రశాంతం నిర్వహించారు. ఈ సందర్బంగా ఏఐటీయూసీ నగర కార్యదర్శి కె సత్యాంజనేయ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నామని ఇంకా ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక హెూదా, విశాఖకు రైల్వేజోన్ చేయలని విభజన హామీలు భాగంగా కేంద్రంలో విడుదల చేయు చివరి బడ్జెట్‌లో రాష్టానికి ప్రత్యేక హెూదా అమలు చేయలని ఈ బంద్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయడం జరుగుతున్న దన్నారు. అనంతరం 48 వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు మరియదాసు మట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకహెూదా విషయంలో న్యాయం జరిగినంత వరకు ఇలాంటి బంద్‌లు, నిరసనలు తెలియజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో గూడేల రాంబాబు, నూనెల సూరిబాబు, గూడేల బాబురావు పాల్గొన్నారు.

అరకులో.. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా, విభజన చట్టంలో హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయానే డిమాండ్ చేస్తూ అరకులో శుక్రవారం టీడీపీ, వామపక్ష నాయకులు వేర్వేరుగా రోడ్లుపై ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మండల అధ్యక్షులు శెట్టి బాబూరావు, ఎంపిపి అమ్మిన, జిల్లా అధికార ప్రతినిధి శెట్టి అప్పారావు, సీపీఎం నాయకులు పొద్దు బాలదేవ్, రామరావు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

పాడేరులో.. విశాఖ మన్యం పాడేరు డివిజన్ కేంద్రంలో ప్రత్యేకహెూదాపై ప్రకటించిన గళం నీరసపోయింది. నిరసన ప్రదర్శనలు మిన్నంటే అవకాశం ఉందనిపించినప్పటికీ తెలుగుదేశం, వైసిపి, జనసేన పార్టీలు దూరం కావడంతో కాంగ్రెస్, సి.ఐ.టి.యు మినహా ఎవరు రోడ్డెక్కని పరిస్థితి నెలకొంది. ఉదయం మంచుకారణంగా ఎవరు బయట తిరగని పరిస్థితుల్లో ఎండెక్కిన తరువాతయినా పార్టీలు ముందుకువస్తాయని భావించి దుకాణ దారులు స్వచ్ఛందంగానే దుకాణాలను మూసి తమ మద్దతును తెలిపారు.

డుంబ్రిగుడలో.. ప్రత్యేక హెూదా సాధన కోసం శుక్రవారం నిర్వహించిన బంద్ మండల వ్యాప్తంగా సంపూర్ణంగా జరిగింది.బంద్ సందర్భంగా మండల కేంద్రము డుంబ్రిగుడ గ్రామంలో మండల దేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం అరకు పాడేరు రహ దారి లో స్టానిక మూడు రోడ్ల కూడలిలో ఆందోళన చేపట్టారు ఈసందర్భంగా మండల దేశం పార్టీ నాయకుడు సుబ్బారావు మాట్లాడుతూ కేం ద్రం లో ని ఎన్డీయే ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇవ్వడంలో విఫలమైందని ఆరోపించారు.అలాగే విశాఖకు ప్రత్యేక రైల్వే జోన్, గిరిజనులు యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బంద్‌ను పురస్కరించుకుని పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

పూడిమడకలో..

గ్రామపంచాయతీ ఆవరణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మేరుగు బాపు నాయుడు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విశాఖపట్నం రైల్వే జోన్ కడప స్టీల్ ప్లాంట్ పోలవరం ప్రాజెక్ట్ అమరావతి నిధులు ఇవ్వకుండా విభజన చట్టంలో 18 అంశాలను కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన కారణంగా శుక్రవారం పూడిమడకలో ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రజల ఆరాధ్య దైవం నారా చంద్రబాబు నాయుడు మద్దతుగా నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రతి గ్రామంలోనూ నిరసనలు ధర్నాలు ఉద్యమాలు చేపట్టడం జరిగింది.

పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వం ధ్యేయం

గవిరెడ్డి రామానాయుడు



మాట్లాడుతున్న రామానాయుడు

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండలంలో దొర్ల గొటివాడ గ్రామంలో శుక్రవారం ఉదయం మాజీ సర్పంచ్ చుక్కల బాలరాజు ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నిరుపేదల మహిళలు ఆరు వందల మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు సహాయ సహకారాలు అందించకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాత్రి, పగలు కష్టపడి పనిచేస్తూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత చంద్రబాబునాయుడిదేనన్నారు. ప్రతీ గ్రామంలోను అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అలాగే డి.గొటివాడ గ్రామంలో ఊరంతా సీసీ రోడ్లు, ఇంటింటికి కొళాయిలు, రైతులకు బోర్లు, అమ్మవారికి మండప నిర్మాణం, ఆలయం చుట్టూ సిమెంట్‌రోడ్డు నిర్మాణం వంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలందరికి పసుపు కుంకుమ పథకం ద్వారా పదివేల రూపాయలు, సెల్‌ఫోన్ ఇవ్వడం ఇంత వరకు ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలందరూ ముఖ్యమంత్రి చంద్రబాబును మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఓండ్రు గంగమ్మ, టీడీపీ రూరల్ జిల్లా ఉపాధ్యక్షులు పుప్పాల అప్పలరాజు, అద్దేపల్లి జగ్గారావు, సీడీసీ ఛైర్మన్ మజ్జి తాతబాబు, ఎంపీటీసీలు ఉండూరి దేముడు, చింతలపాటి కళ్యాణ చక్రవర్తి, టీడీపీ నాయకులు ఓండు కృష్ణ, శ్రీనాధు మధు, గండి శ్రీనివాసరావు, మజ్జి విశ్వనాథ్, కె.సోమన్నదొర, మైచర్ల సన్యాసిరావు, పేరపు కొండబాబు పాల్గొన్నారు. అనంతరం పెంటయ్యపాలెంలో ప్రమాదంలో మరణించిన అనపర్తి శ్రీను భార్య ఉమాదేవికి చంద్రన్న భీమా ఐదులక్షలు మంజూరైందని, ముందుగా ఐదువేల రూపాయల చెక్కును అందించారు.

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

మాడుగుల, న్యూస్‌లీడర్: ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ జోన్ ఛైర్మన్ శ్రీనాధు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాడుగుల వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవీ క్లబ్ ప్రతినిధులు ఎం.రాము, పి.సురేష్‌కుమార్, ఎంవీ మధు, పీవీ రమణమూర్తి హాజరయ్యారు. మాడుగుల వాసవీక్లబ్ ఛైర్మన్‌గా జాగాని చంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా పుట్టా మురళీకృష్ణ, కోశాధికారిగా జాగాని నానాజీ, ఉపాధ్యక్షులుగా శ్రీనాధు నారాయణరావు, కార్యదర్శిగా మామిడి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. మరికొంత మంది సభ్యులను ఎన్నుకున్నారు. అనకాపల్లికి చెందిన కిడ్నీ బాధితులు శ్రీనాధుబాబూరావుకి 16వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం సాధువులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

కేజేపురంలో వాసవీ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు...

కేజేపురం ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ నూతన కమిటీ



వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం

అధ్యక్షుడుగా శ్రీనాధు శేఖర్, సెక్రటరీగా మెల్లూరి నాగేశ్వరరావు, కోశాధికారిగా పుట్టా రవికృష్ణ, వైస్ ప్రెసిడెంట్‌గా పుట్టా రామకృష్ణరాజును ఏర్పాటు చేశామని పుట్టా కామేశ్వరరావు శుక్రవారం ఉదయం తెలిపారు. వాసవీ క్లబ్ సభ్యులుగా పుట్టా రాంబాబు, పాలకుర్తి శ్రీను, పాలకుర్తి సూర్య ప్రకాష్, పాలకుర్తి సత్యనారాయణ, మెల్లూరి శ్రీనివాసరావుతో పాటు మొత్తం 54మంది సభ్యులను ఎన్నుకున్నామని పుట్టా కామేశ్వరరావు తెలిపారు.

ఘనంగా తులసీరావు జన్మదిన వేడుకలు

గాజువాక, న్యూస్‌లీడర్: విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు జన్మదిన వేడుకలు షీలానగర్‌లోని విశాఖ డెయిరీలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ఎండి ఎస్వీ రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ డెయిరీని అభివృద్ధి పథంలో నడపడంతోబాటు, పాడి రైతుల సంక్షేమం కోసం అహర్నిషలు కృషిచేస్తున్న తులసీరావు జన్మదిన కార్మికులకు పర్వదినం అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 100మందికి పైగా కార్మికులు రక్తదానం చేశారు. రక్తదానం మరొకరికి ప్రాణదానంగా భావించి ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని ఆయన ఈ సందర్భంగా కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయుడు తదితరులు పాల్గొన్నారు.

17 ఏళ్ల తర్వాత ఫించన్ రూ.121 పెంచారు


మాజీ ఉద్యోగి ఆవేదన

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : ప్రభుత్వరంగసంస్థల్లో పనిచేసి వయోభారంతో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అతి స్వల్పమైన పీఎఫ్ పెన్షన్‌ను అందిస్తున్నారని హిందుస్థాన్ షిప్ యార్డ్ మాజీ ఉద్యోగి బొడ్డేటి వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. తాను 1995 నుంచి 2002వరకు ఉన్న పీఎఫ్ సొమ్మును అమ్ముకొనగా నెలకు 485 రూపాయల పెన్షన్ ఇస్తున్నారని చెప్పారు. అనంతరం 2002 నుంచి 2019 వరకు 121 రూపాయలు పెంచి 606రూపాయలు పెన్షన్ ఇస్తున్నట్టు చెప్పారు. అంటే 17 ఏళ్లుకు కేవలం 121 రూపాయలు మాత్రమే పెంచారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం వృద్ధులకు నెలకు రెండువేల రూపాయల పెన్షన్ అందిస్తోందని, దశాబ్దాల కాలం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేసి, విశ్రాంతి ఉద్యోగిగా మారిన తనకు మాత్రం అంత ఫించను రావడం లేదని వాపోయారు. ఈ శీతాకాల సమావేశాల్లో మాజీ ఉద్యోగులకు ఇస్తున్న పెన్షన్లపై చర్చించి తగు న్యాయం చేయాలని ఆయన కోరుతున్నారు.

వడ్లపూడిలో జనసేన కరపత్రాల పంపిణీ

గాజువాక, న్యూస్‌లీడర్:

జనసేన మెనిఫెస్టోను ఇంటింటికి ప్రచారం చేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జనసేన పార్టీ శ్రేణులు జివిఎంసి 53వ వార్డు వడ్లపూడిలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే పార్టీ గుర్తు గాజు గ్లాసులతో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ ఉత్తరాంధ్ర చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన నాయకుడు పోలరౌతు వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం జనసేన కృషి



చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని బలపర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎం దేముడు, బి కనకరాజు, జె రవి, రాజు, శ్రీను, కోటి, రవి, శివ, నర్సింగ్, జి శ్రీను, నాయుడు జనసైనికులు పాల్గొన్నారు.

అంధ క్రికెట్ క్రీడకు ఆదరణ పెరుగుతోంది

భారత్ కెప్టెన్ అజయ్ కుమార్ -2న విశాఖలో అంధ క్రికెట్ 20 సిరీస్ క్వార్టర్ ఫైనల్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: దేశ వ్యాప్తంగా క్రికెట్‌కు ఉన్న ప్రాచుర్యం అందరికీ తెలిసిందేనని, అదే క్రమంలో అంధ క్రికెట్ క్రీడకు సైతం ఆదరణ పెరుగుతోందని, భారత క్రికెట్ జట్టు నాయకుడు అజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం విశాఖ నగరానికి వచ్చిన ఆయన విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ శనివారం విశాఖ నగరం లోని పోర్ట్ డైమండ్ జూబిలీ మైదానంలో తమిళనాడుతో జరుగనున్న ఆంధ్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు తెలిపారు. అన్ని తరహాల ఆటలలోనూ భారత క్రికెట్ జట్టు తిరుగులేని అజేయ జట్టుగా నిలిచిందన్నారు. వన్డే, టి 20, తదితర అన్ని తరహాల క్రికెట్ లోనూ విజేతగా నిలిచామన్నారు. ఆంధ్ర జట్టు నాయకునిగానూ సేవలందించానని, తమకు దేశ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందన్నారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ భారత దేశ కీర్తిని ఇనుమడింప చేస్తున్న క్రీడాకారులకు, సంస్థలకు మీడియా అన్ని వేళలా సహకారాన్ని అందిస్తున్నదన్నారు. గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జగదీష్ బాబు అందిస్తున్న సహకారంలో భాగంగా ఈ క్రికెట్ మ్యాచ్ ను విశాఖ నగరంలో నిర్వహించడం జరుగుతోందన్నారు. క్రికెట్ మ్యాచ్‌ల



ప్రతినిధి రాబర్ట్ డేవిడ్ మాట్లాడుతూ టి 20 మ్యాచ్‌ల క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ విశాఖ లో నిర్వహిస్తున్నామని, తదుపరి సెమి ఫైనల్ మ్యాచ్ కలకత్తాలో జరుగుతుందని తెలిపారు. కేవలం పది రోజుల నిడివిలో విశాఖలో మ్యాచ్ నిర్వహించేందుకు గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ సంపూర్ణ సహకారం అందించిందన్నారు. అజయ్ కుమార్ కెప్టెన్ గా భాద్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ కప్, ఆసియా కప్, శ్రీలంక టూర్, టి 20 తదితర అన్ని తరహాల్లోనూ విజేత గా భారత జట్టు నిలిచిందన్నారు. ప్రపంచ జట్లలోనే బెస్ట్ ఆల్ రౌండర్ గా అజయ్ నిలిచిందన్నారు. శనివారం జరిగే క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ను నగర వాసులందరూ వీక్షించి క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జగదీష్‌బాబు, సిఈఓ కృష్ణారావు, పాల్గొన్నారు.

2007 వృద్ధుల సవరణ చట్టం అమలు చేయాలి



మాట్లాడుతున్న అప్పారావు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లో వృద్ధుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని గ్రామీణ వయోవృద్ధుల ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కాండ్రేగుల అప్పారావు కోరారు. పట్టణంలోని జార్జిక్లబ్ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2007 వృద్ధుల సవరణ చట్టం ఇంత వరకు అమలుకు నోచుకులేదన్నారు. సీనియర్ సిటిజన్లకు రైల్వే కోటాను పెంచాలన్నారు. వృద్ధులకు రాయితీలను అమలు చేయాలన్నారు. సమావేశంలో బుద్ధ మహాలక్ష్మినాయుడు, ఎన్.ఉమామహేశ్వరరావు, కర్రి జగ్గప్పారావు, ఎ.రామారావు, శేషకుమార్ పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల వినూత్న నిరసన




సింహాచలం, న్యూస్‌లీడర్: కేంద్ర ప్రభుత్వ వ్యతిరేకతకు నిరసనగా పెందుర్తి నియోజక వర్గం టిడిపి నాయకులు వినూత్న నిరసనను తెలిపారు. పెందుర్తి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం ముందు మోకాళ్లపై కూర్చొని ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇవ్వాలంటూ నిరసన తెలియజేశారు. అనంతరం పెందుర్తి కూడలిలో మానవహారం నిర్వహించారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విషయాల్లో అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో బండారు అప్పలనాయుడు, పీల శ్రీను, కరకదేముడు, దాట్ల మధు, బుజ్జి పాల్గొన్నారు.

2న రోబో-2 చిత్ర ప్రదర్శన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విఎంఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఈ శనివారం ఫిబ్రవరి 2న రోబో-2 చలన చిత్రాన్ని వి ఎం ఆర్ డి ఏ బాలల ప్రాంగణం లో ప్రదర్శించనున్నట్లు కమిషనర్ బసంత్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. రజనీకాంత్, అమీజాక్సన్, ప్రతినాయకుడిగా అక్షయ్ కుమార్ నటించిన ఈ చిత్రం 2010 లో వచ్చిన రోబో సినిమా కు కొనసాగింపుగా చెప్పుకోవచ్చు. భారత చలన చిత్ర చరిత్రలో అత్యధికంగా గ్రాఫిక్స్ తో తీసిన ఈ చిత్రంలో మొబైల్ వాడకం వల్లవచ్చే రేడి యేషన్, దానివల్ల ప్రజలకు కలిగే హాని పై వివరించారు దర్శకులు శంకర్ ఈ ఉచిత చలన చిత్ర ప్రదర్శన శనివారం సాయంత్రం 5.30 గంటలకు ఉంటుందని, అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

ఇది జనరంజక బడ్జెట్

బీఎంఎస్ పోర్టు వర్కర్స్ ఆల్ ఇండియా అధ్యక్షుడు భవానీ శంకరుడు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కేంద్ర ప్రభుత్వం శుక్రవారం పార్లమెంట్‌లో ఆర్థికమంత్రి పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ జనరంజకంగా వుందని భారతీయమజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) విశాఖ పోర్టు వర్కర్స్ ఆల్ ఇండియా అధ్యక్షుడు కర్రి భవానీ శంకరుడు అభిప్రాయ పడ్డారు. కర్షకులు, కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా పేద రైతులకు ఏడాదికి రూ. 6000 ఇవ్వనున్నట్లు ప్రకటించడం హర్షణీయం. ఈ పథకంతో 12 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనున్నట్లు తెలిపారు.ఆదాయ పన్ను 5 లక్షలు వరకు మినహాయించడం అభినందనీయం. దీని ద్వారా కోట్లాది మంది సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మేలు జరగనుందన్నారు.అదే విధంగా కార్మికులకు కూడా మెరుగైన ఫించన్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు.కార్మిక ప్రమాద భీమా 1.5 లక్షల నుంచి 6 లక్షల రూపాయలు వరకు పెంచడం హర్షనీయమన్నారు. వేతన జీవులకు, పింఛన్ దారులకు కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఊరట కల్పించిందన్నారు. గ్రాట్యుటీ లిమిట్ 10 లక్షల రూపాయలు నుంచి 30 లక్షల రూపాయలకు పెంచడం అభినందనీయమన్నారు.ఇళ్ల కొనుగోలు దారులకు జీఎస్టీ మినహాయించేందుకు త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని పేర్కొనడం కూడా మంచి పరిణామమన్నారు. త్వరలో భారత్ రైలు ప్రారంభించడం కూడా అభినందనీయమన్నారు. మొత్తం మీద బడ్జెట్ ఆద్యంతం అందరిలో ఆనందాన్ని నింపిందని భవానీ శంకరుడు అభిప్రాయపడ్డారు.

పింఛనుదారుల్లో సందడి


అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: రెట్టింపు పింఛన్లుతో సంతోషంగా పండుగ వేల అచ్యుతాపురం మం డలంలో పలుచోట్ల రెట్టింపు పిం చన్లు పండగ వాతావరణం కని పించింది. ఫిబ్రవరి 1న రెట్టింపు పింఛన్ల అందుకోవడంతో విక లాంగులు వితంతువులు ఒంటరి మహిళలు వృద్దులలో శుక్రవారం సంక్రాంతి పండగల ఉందని పింఛనుదారులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి సంక్షేమం ఆనందం చంద్రన్న బీమా అన్న క్యాంటిన్లు ఆదరణ పేదరికంపై గెలుపు పసుపు, కుంకుమ యువనేస్తం పెళ్లి కానుక, విద్యారంగం పట్నం మౌలిక సదుపాయాలు అందివ్వడంతో స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ బంగారు కల తీసుకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడుకి పింఛనుదారులు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

31 వార్డులో 'నిన్ను నమ్మం బాబు' రావాలి జగన్- కావాలి జగన్



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: విశాఖ ఉత్తర నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 31వ వార్డు రైల్వే న్యూకోలని, రామాలయం వీధిలో వార్డు అధ్యక్షులు షేఖ్ జుబెర్ ఆధ్వర్యంలో 57, 71, బూత్‌లలో 'నిన్ను నమ్మం బాబు' 'రావాలి జగన్ కావాలి జగన్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు హాజరయ్యారు. ఈ మేరకు గడప గడపకు వెళ్లి వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రములో రాయుడు శ్రీను, బొడ్డేటి నాగు, నంబాళ్ల ఈశ్వరరావు, చల్లా ఈశ్వరరావు, రామలక్ష్మి, కె.చిన్నా, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విభజన హామీలను అమలు చేయాలని మౌన ప్రదర్శన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖపట్నం రైల్వే జోన్ తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ న్యూఢిల్లీలోని మహాత్మా గాంధీ సమాధి రాజ్ ఘాట్ వద్ద మాజీమంత్రి కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన నిర్వహించారు. విశాఖపట్నం నుంచి ఢిల్లీ వెళ్లిన ప్రతినిధి బృందం కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపారు. రాజ్ ఘాట్ నిరసన కార్యక్రమంలో లోకసత్తా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి, ఉత్తరాంధ్ర రక్షణ వేదిక కన్వీనర్ ఎస్ ఎస్ శివ శంకర్, రైల్వే కార్మిక సంఘం నాయకులు చలసాని గాంధీ తదితరులు పాల్గొన్నారు.

తూర్పు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన సీఎంకు సత్కారం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: తూర్పు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రిని కలిసి ఘనంగా రాష్ట్ర తూర్పు కాపు సంఘం నాయకులు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సభ్యులు, ఉత్తరాంధ్ర నాయకత్వ శిక్షణా శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర తూర్పు కాపు సంఘ నాయకులంతా గజమాలతో సత్కరించారు. అడగకుండానే తూర్పు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తూర్పు కాపులంతా మీకు ఋణపడి ఉంటామని కలిశెట్టి ముఖ్యమంత్రికి తెలియజేసారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కాపు జాతికి న్యాయం జరగలేదని, ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోనే కాపులకు న్యాయం జరిగిందన్నారు. ఉత్తరాంధ్రలో గల తూర్పు కాపులకు ఓబీసీ ధృవీకరణ పత్రాలు ఇప్పిస్తున్నప్పటికీ మిగతా ప్రాంతాలలో ఓబీసీ పత్రాలు ఇవ్వడం లేదని ఈ సందర్భంగా కలిశెట్టి, ముఖ్యమంత్రికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కునుకు రాజశేఖర్, జోగినాయుడు, మహంతి వాసుదేవరావు, చింత చిన్న, కె.ఎస్.ఆర్.నాయుడు, పిన్నింటి రామారావు, పిన్నింటి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణానికి దరఖాస్తుల స్వీకరణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మురికివాడల్లో నివశిస్తున్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఇంటి స్థలం ఉండి ఇళ్ళు కట్టుకోలేని వారికోసం ఎన్టీఆర్ గృహనిర్మాణం కింద దరఖాస్తు చేసుకోవచ్చని ఏక్షన్‌ఎయిడ్ సౌకర్యంతో మహిళావిక్షన్ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డు యూత్ హాస్టల్‌లో నందు ఏపీ ప్రభుత్వ గృహ సంక్షేమ పథకాలపై అవగాహనసదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ గృహ నిర్మాణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్‌ఇంజినీర్ పివి జోగారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖ నగరంలో వున్న పేద ప్రజలు చాలమంది ఏపీ గృహ నిర్మాణ సంక్షేమ పథకాలపై సరైన అవగాహన లేక ఇళ్లు పొందలేకపోతున్నారన్నారు. ఇంటిస్థలం ఉన్న ఇల్లు కట్టుకోలేని వారి కోసం మహా విశాఖ నగర పాలకసంస్థలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నిర్మాణ సంక్షేమ పథకాలు పొందాలంటే స్థానికంగా రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఎక్కడైనా పనికొస్తుందని చెప్పారు. ఇటువంటి వారికోసం 2004నుంచి 2014 వరకు గృహనిర్మాణ పథకంద్వారా ఇళ్లు నిర్మించుకుంటే అటువంటి వారికి పరమృత్యులనిమిత్తం 10వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. మరిన్ని వివరాలకు టోల్‌ఫ్రీ నెం 1100కు ఫోన్‌చేసి వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

దక్షిణంలో వైసీపీ ప్రచారం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా గురువులు తు క్రవారం దక్షిణ నియో జకవర్గ పరిధిలో పర్యటించారు. ఈ పర్యటనలో భా గంగా ఆయన నవరత్నాలపై ఫిషింగ్‌హార్బర్‌లోని మత్స్యకారులకు,వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా వైఎస్సార్‌సీపీ గెలుపు ఆంధ్రాకు మెరుపు అని, అందరు వైఎస్సార్‌సీపీకి ఓట్లువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్యకార వ్యాపారస్తుల డ్రైవిష్ సంఘం వి రామారావు, కె చిన్నమ్మలు, ఎ గురునాథ్, కిషోర్, టి పరదేశమ్మ, డి ఎర్రమ్మ, ఎం సోములమ్మ, టి చిన్న రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాసుపల్లికి ఓటమి భయం పట్టుకుంది: కొండా రాజీవ్‌గాంధీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ అర్బన్ జిల్లా అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ వాసుపల్లి గణేష్‌కుమార్ ఆయన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించినటువంటి ఒక సమావేశంలో ఒక ఛానల్‌తో మాట్లాడుతూ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యేలను, ఎంపీలను కూడా అత్యంత హేయమైన అసభ్యపద జాలంతో దూషణలు చేయటం జరిగిందని ఆయన మతిభ్రమించి మాట్లాడుతున్నారో, ఆయనలో ఓటమి భయం పుట్టుకొచ్చి మాట్లాడుతున్నారో నాకైతే తెలియదు గాని మా పార్టీ ఎంపీలను, ఎమ్మెల్యేలను, అసెంబ్లీ కో ఆర్డినేటర్లను, పార్టీని అత్యంత తీవ్రమైనటువంటి అసభ్య పదజాలంతో దూషించడాన్ని కొండా రాజీవ్ గాంధీ తీవ్రంగా ఖండించారు. మా పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావట్లేదని, ఇళ్లల్లో కూర్చున్నారని విమర్శలు చేసిన వాసుపల్లి గణేష్‌కుమార్ మా ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొని మా ఎమ్మెల్యేలను మంత్రులుగా చేస్తే అది దుశ్శాసన సభ అవుతుంది కానీ శాసనసభ ఎందుకు అవుతుందని చెప్పి ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ప్రశ్నించారు. మంత్రిగా చేసిన మా ఎమ్మెల్యేలు బర్తరఫ్ చేయమనండి మరుసటి రోజు పొద్దున్నే ఎంటర్ గేటు తెరవక మునుపే ఎమ్మెల్యేలను తీసుకువచ్చి అసెంబ్లీ ముందు నిలబెడతానని జగన్‌మోహన్‌రెడ్డి అన్న మాటను ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీ గుర్తు చేశారు. ప్రత్యేక హోదా కోసం పదవుల తునప్రాయంగా త్యాగం చేసిన పార్లమెంటు సభ్యులను అవమానకరంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. మా పార్టీ ఎమ్మెల్యేలు లూటీలు చేస్తున్నారని, కబ్జాలు చేస్తున్నారని సత్యదూరమైన అటువంటి తప్పుడు కోతలు కోయటం చాలా బాధాకరమని నిజంగా వాసుపల్లి గణేష్‌కుమార్ ధైర్యముంటే ఈ నాలుగేళ్లలో దక్షిణ నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలపై అవినీతి కార్యకలాపాలపైన అభివృద్ధి పైన బహిరంగ చర్చకు సిద్ధమా అని రాజీవ్ గాంధీ వాసుపల్లి గణేష్ కుమార్‌కి సవాల్ విసిరారు. దక్షిణ నియోజకవర్గం నడిబొడ్డున వాసుపల్లి గణేష్‌కుమార్ చెప్పిన ప్రాంతంలో చెప్పిన సమయానికి సిద్ధంగా ఉంటానని వాసుపల్లి గణేష్‌కు మార్‌లో నిజాయితీ ఉంటే ఈ బహిరంగ సవాల్ స్వీకరించాలని కోరారు. తద్వారా ప్రజలకు నిజానిజాలు తెలియాలని చెప్పి ఈ సందర్భంగా కొండా రాజీవ్‌గాంధీ డిమాండ్ చేశారు. ఒక విద్యావంతులుగా వాసుపల్లి గణేష్ కుమార్ తన స్థాయికి దిగజారి ఇటువంటి విమర్శలు చేయటం



సిగ్గుచేటని మరొకసారి ఇలాగ దుర్భాషలతో తన నోటికి పని చెప్పకుండా ఐదేళ్లలో మిగిలిన రెండు నెలలు అయినా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విధంగా వాసుపల్లి గణేష్ కుమార్ కృషి చేయాలని దానికి ముందు మా ఎమ్మెల్యేలకు ఎంపీలకు పార్టీకి బహిరంగ క్షమాపణ చెప్పి తీరాలని ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా గురువులు, మాజీ కార్పొరేటర్ గులిపిల్లి ఆనంద్, దక్షిణ నియోజకవర్గ అధికార ప్రతినిధి గుత్తుల నాగభూషణం, వార్డ్ అధ్యక్షులు సూరాడ తాతారావు, నొల్లు పోతు స్వామి, దశమంతుల మాణిక్యాలరావు, కండిపిల్లి నర్సింగరావు, చెట్టిబోయిన విజయ్, చిల్లా గోవింద్, 21వ వార్డ్ యువజన అధ్యక్షుడు దిలీప్ పాల్గొన్నారు.


విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జ్ఞానాపురంసెయింట్ పీటర్స్ హైస్కూల్‌లో 84-85 విద్యాసంవత్సరంలో చదువుకున్న పూర్వవిద్యార్థులు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత స్టడీమెటీరియల్ అందచేసారు. విద్యార్థులు పరీక్షలపై ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, పరీక్షల సమయంలో మనస్సును ప్రశాంతంగా ఉంచుకుని వ్రాయాలని అవగాహన కల్పించారు. ఏయూ రిటైర్డ్ స్టార్ గంధం గోపాలకృష్ణ, నేవల్ డిపార్ట్‌మెంట్ బొత్స సత్య శ్రీనివాసరావు, పోలీస్ డిపార్ట్‌మెంట్ బీశెట్టి ఈశ్వరరావు విద్యార్థులను ఉత్తేజపరచారు. ఈ కార్యక్రమానికి డీఈఓ బి లింగేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసారు. పిల్లలలోని సృజనాత్మకతను ఉపాధ్యాయులు గుర్తించినపుడే అన్నిరంగాల్లో అభి వృద్ధి చెందుతారన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య నభ్యసించినపుడే ఉత్తమ భావి పౌరులుగా రూపొందుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎసీపీ కింజరపు ప్రభాకర్, పూర్వవిద్యార్థుల అధ్యక్షులు డి. శివకుమార్‌రెడ్డి, కార్యదర్శి పి.రమేష్, కోశాధికారి వై.శ్రీనివాసరావు, మళ్ల మోహనరావు, పాఠశాల ప్రిన్సిపాల్ అప్పలనాయుడు ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.



పొలంలోకి దూసుకెళ్లిన కారు: ఒకరి మృతి




నందిగామ : నందిగామ మండలం ఐతవరం గ్రామ శివార్ల 65వ నెంబర్ జాతీయ రహదారిలోఒకకారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కోస్టల్ బ్యాంక్‌ఎండీగా, ఓఫార్మా కంపెనీకి యజమానిగా విధులు నిర్వహిస్తున్న చిగురుపాటి జయరామ్ మృతి చెందినట్లుగా పోలీసులు గుర్తించారు. ఈప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నా రు. పలు టోల్‌గేట్లలోని సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో మృతుడు వెనుక సీట్లో ఉన్నా డని, డ్రైవర్ ఏమయ్యాడని ఆరాతీస్తున్నారు. పోలీసులు దర్యాప్తులో కారులో మద్యం సీసాలు లభ్యమయ్యాయని తెలిపారు. జయరాం మృతిని హత్యకేసుగా నమోదు చేసినట్లు తెలిపారు. మృతుని బ్యాంకులావాదేవీలు, పిడెట్ టౌ ఆధారాలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు పోలీ సులు వెల్లడిస్తున్నారు. రాత్రి 12 గంటలసమయంలో కారులో శవముందనే సమాచారంతో ఘటనాస్థలికి చేరు కున్నామని పోలీసులు పేర్కొన్నారు.

ద్వాక్రా మహిళలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ



ఎన్ఏడి న్యూస్‌లీడర్: జీవీఎంసీ జోన్ 4 కార్యాలయంలో ద్వాక్రా మహిళలకు (ఆర్పీలకు) స్మార్ట్‌ఫోన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఎవిఓటి చిట్టిబాబు చేతులు మీదుగా ఈ స్మార్ట్‌ఫోన్లను 33 వార్డుకు తాటిచెట్లపాలెం, వెంకటేశ్వర కాలనీ ద్వాక్రా మహిళలకు ఈ ట్యాబ్‌లు అందజేశారు. తెలుగుదేశం పార్టీ మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నో పథకాలను మహిళలకు అందిస్తున్నారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుదేశం పార్టీ అర్బన్ జిల్లా అధికారప్రతినిధి కార్యదర్శి ఆకిరెడ్డి జగదీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సీవో భవాని, అధ్యక్షురాలు రాఘవమ్మ, వార్డు టీడీపి కార్యదర్శి కొల్ల రవికుమార్, పార్టీ శ్రేణులు ద్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

దోమలను తరిమికొట్టే గుడ్‌నైట్ నీమ్ అగర్‌బత్తి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: దోమలు కుడితే ఎంతటి ప్రాణాంతక విష జ్వ రాల ప్రబలుతాయో అందరికీ తెలిసిందే. టైఫా యిడ్, మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలకు దోమలే కారకం. మన ఇళ్లలో సాధారణంగా వాడే దోమల కాయిల్స్ కొందరికి పడవు. అలాంటి సందర్భాల్లో సమర్థవంతంగా దోమలను తిరస్కరించేందుకు సహజ మార్గం 'గుడ్‌నైట్ నీమ్ అగర్బత్తి. ఇది దోమలను తరిమి కొట్టడంలో సమర్థవంతంగా పనిచేస్తోంది. తక్కువ పొగతో ఆహ్లాదకరమైన సహజ పరిమళాలతో వేప, హోల్లిని కలిగి మూడు గంటల పాటు కాలుతూ అన్ని రకాల దోమల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ గుడ్‌నైట్ నీమ్ అగర్బత్తి మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా తదితర వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. గుడ్‌నైట్ నైట్రల్స్ నీమ్ అగర్బత్తిని ప్రభుత్వం ఆమోదించింది, సహజ నీమ్, పసుపుతో తయారుచేసిన ఈ అగర్బత్తి 10 గుడ్‌నైట్ స్టిక్‌లు కేవలం రూ.15 మాత్రమే. దోమలు నుంచి మీ కుటుంబాన్ని కాపాడటానికి ప్రతిరోజూ 'గుడ్‌నైట్ నీమ్ అగర్బత్తి'ని వాడడం మంచి అలవాటు. అందరికీ సురక్షితంగా ఉంటుంది.

ఉచిత మెగా వైద్య శిబిరం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: 37 వార్డ్ పరిధి రాజీవ్‌నగర్ గ్రామంలో ఎన్టీఆర్ సేవ సమితి, ఎంపీఎం ట్రస్ట్, 37వ వార్డ్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌరిజ మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగినది. ఈ కార్యక్రమానికి గీతం యూనివర్సిటీ అధ్యక్షులు ఎం.భరత్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా గంకల అప్పారావు మాట్లాడుతూ పూజ్యనీయులు కీర్తిశేషులు డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి ఎంతో నిరుపేదలకు ఆరోగ్యంగా ఉండేందుకు గీతం వైద్యశాల పెట్టి ఉచిత మెగా వైద్యం అందచేస్తున్న మహానుభావుడు అని వారి అడుగుజాడలలో వారి మనవడు ఎం. భరత్ కూడావారి అడుగుజాడల్లోనే నడవడం సంతోషకరంగా ఉందని కాబట్టి ప్రజలందరూ వారి కుటుంబానికి కృతజ్ఞతతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల రోగాలకు సంపాదించిన డాక్టర్లు సిబ్బంది, అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా సాధించి తీరుతాం: ద్రోణంరాజు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించి తీరుతామని పీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాసరావు అన్నారు. ప్రత్యేక హోదా సాధన కమిటీ ఇచ్చిన బంద్ పిలుపునకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది. బంద్‌లో భాగంగా శుక్రవారం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి జగదాంబ కూడలి వరకు నేతలు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లారు. రహదారిపై నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ మొదటి నుంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం పోరాటం చేసింది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ కపట నాటకాన్ని కట్టిపెట్టి ప్రత్యేక హోదా ప్రకటించాలని అన్నారు. రాష్ట్రానికి హోదా ఇచ్చేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, బీజేపీ ప్రభుత్వానికి ప్రత్యేక హోదా ఇవ్వడం ఇష్టంలేదని అన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కర రావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. మొదటి నుంచి హోదా కోసం పోరాడేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి తోట దుర్గారావు, తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జ్ జగ్గుపల్లి అప్పలరాజు, సేవాదళ్ చైర్మన్ పెంటపల్లి సత్యనారాయణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎల్ రామారావు, ప్రధాన కార్యదర్శి శివకుమార్, అఖిల భారత యువజన కాంగ్రెస్ ఎన్నికల అధికారి వేగి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు కటుమచ్చు తాతారావు, ఉమామహేశ్వ రరావు, సునంద, మాజీ కార్పొరేటర్లు ఆలేటి హేమలత, సిమ్మ భాస్కరరావు, పీతల శ్రీను, కన్నలక్ష్మి, పాల్గొన్నారు.

కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా సీత వెంకటరమణ



అమరావతి : రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా సీత వెంకటరమణను నియమిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. నియామక ఉత్తర్వులు అందుకున్న సీతా వెంకట రమణ అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి బొకె అందచేశారు. కాపుకార్పొరేషన్‌డైరెక్టర్ తన శక్తి వంచన లేకుండా కార్యక్రమాలు చేపడతానని చెప్పారు

టీడీపీ పథకాలు ప్రజలకు చేరువ కావాలి: పిఓ



సీతంపేట న్యూస్‌లీడర్: ఐటిడిఎ ద్వారా అమలులో ఉన్న అన్నిపథకాలు ప్రజలకు చేరువ కావాలని ఐటిడిఎ పీవో ఎల్ శివశంకర్ కోరారు. సీతంపేట ఐటిడిఎ సమావేశ మందిరంలో ఎంపిడిఓ ఆర్వోలు, ఏపీఓలు, ఏపీఓలతో పిఓ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాలు ఎందరు నిర్మించుకున్నారు, ఎంతమంది గ్యాస్ వినియోగిస్తున్నారు, మరుగుదొడ్లు వినియోగించే టట్లు అవగాహన కలిగించాలని చైతన్యం తేవాలని అన్నారు. గోకులాలు నిర్మించేందుకు రెవిన్యూ సిబ్బంది స్థలాలు కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ 2019 డైరీని బాలయ్యశాస్త్రి లేవుట్‌లో వున్న స్వాతి ప్రమోటర్స్ ప్రధాన కార్యాలయంలో ప్రమోటర్స్ ఎండీ రమేష్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం అనకాపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ వెంకటరెడ్డికి డైరీ అందచేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ అసోసియేషన్ సభ్యులు, స్వాతిప్రమోటర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

గిటార్, కీబోర్డుపై శిక్షణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటలనుంచి బాలలకు ఉచిత కీబోర్డు, గిటారువినియోగంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు విజెఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్‌దుర్గారావు తెలిపారు. గురువారం విజెఎఫ్ వైజాగ్‌ఎక్స్‌ప్రెస్ సమావేశంలో మాట్లాడుతూ విజెఎఫ్ చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సౌజన్యంతో దాబాగార్డెన్స్ విజెఫ్ ప్రెస్‌క్లబ్‌లో శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. విద్యారంగంలో ప్రతిభ కనబరుస్తున్న మీడియా ఉద్యోగుల పిల్లలకు ప్రతిఏడు స్కాలర్‌షిప్పు లిచ్చి ప్రోత్సహిస్తున్నామని, కళారంగంలో కూడా మీడియా ఉద్యోగుల పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రోత్సాహించాలనుకుంటున్నామన్నారు. యూనివర్సల్ సంగీత అకాడమీ (న్యూఢిల్లీ) కి చెందిన గిటారు రావు ఆధ్వర్యంలో 10నుంచి 16 సంవత్సరాలలోపు పిల్లలకు ఉచితంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కీబోర్డు, గిటార్, ఫ్లూట్ వినియోగం పై ఉచితంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేస్తున్నామన్నారు. గిటారు, కీ బోర్డు పైనజంలో వున్న బాలలు తమవెంట తీసుకురావచ్చన్నారు. ఆసక్తిగల మీడియా ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు శుక్రవారం సాయంత్రం 6గంటలలోపు విజెఫ్ ప్రెస్‌క్లబ్ మేనేజర్ వివిఎస్ రమేష్‌కి ఫోన్‌చేసి (0891 2784099) పేర్లు నమోదు చేసుకోవలసియుంటున్నారు. తక్కువసమయంలో ప్రతిభ కనబర్చిన బాలలకు ప్రత్యేక బహుమతులు కూడా అందిస్తామని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో బాలలకు భోజన సదుపాయం ఏర్పాటుచేసామన్నారు. ఈ సమావేశంలో వైజాగ్‌జర్నలిస్టుల ఫోరం ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజుపట్నాయక్, టి. నానాజి, సంయుక్త కార్యదర్శి దాడి రవికుమార్, కోశాధికారి పిఎన్‌మూర్తి, ఎపి చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ రాష్ట్ర అధ్యక్షులు గొండు సీతారాం, విజెఎఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి వరలక్ష్మి, ఆరోతిశెట్టి రావు, ఎండి గయాజుద్దీన్, ఎంఎస్ఆర్ ప్రసాద్, పి దివాకరరావు, ఎస్ మాధవరావు, ఎస్‌డేవిడ్‌రాజ్, డి గిరిబాబు, కెఆర్ శేఖర్‌మంత్రి తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌పై దౌర్జన్యం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా గూడూరు మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న దళిత గ్రూప్ 1 అధికారి ఓబులేసుపై దౌర్జన్యం చేసి కుల దూషణచేస్తూ అవమానించిన అగ్రకుల నిందితులను కఠినంగా శిక్షించాలని ఏపీ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామేల సింహాచలం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రూప్ 1 పరీక్షల్లో మెరిట్‌లో ప్రథమ స్థానంలో నిలిచి గూడూరు మున్సిపల్ కమిషనర్‌గా నియమించబడ్డ దళిత తేజమన్నారు. చిత్త శుద్ధితో పనిచేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను చక్కగా అమలు చేస్తున్న వ్యక్తిని కేవలం ఎదు మాసాలకే బదిలీచేయడం దుర్మార్గమన్నారు. నిజాయితీ పరుడైన దళిత అధికారిని రాజకీయ వేధింపులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తనలోని ప్రతిభను గుర్తించి ముఖ్యమంత్రి అవార్డు సైతం ఇవ్వడాని గుర్తుచేశారు. ప్రభుత్వంఇటువంటి దౌర్జన్యాలకు అడ్డుకట్టవేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

పర్యావరణ పరిరక్షణకు భూధార్మిక విద్యుత్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : భూ ఉష్ణోగ్రతను వినియోగించుకుని విద్యుత్ ఉత్పాదన చేయడం, భూ ధార్మిక శక్తి శిలాజ ఇంధనాలకు మంచి ప్రత్యామ్నాయ వనరుగా డీఈఓ పేర్కొన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రంలో నేల బొగ్గుని మండించడం వలన గ్లోబల్ వార్మింగ్‌కు కారణమయ్యే గ్రీన్ హౌస్ వాయువులు విడుదలఅవుతాయన్నారు. భూ ధార్మిక విద్యుత్ కేంద్రంలో ఎలాంటి శిలాజ ఇంధనాలని వాడాల్సిన అవసరం ఉండదు. భూ ధార్మిక శక్తి అనేది స్వచ్ఛమైన, సుస్థిరమైన తరగని శక్తి వనరు. ఈ విధమైన విద్యుత్ ఉత్పాదన తక్కువ ఖర్చుతో కూడుకున్నది పర్యావరణ హితమైంది, భూమి రాతిపొరల్లోని వేడినీటినిపైపుల ద్వారా భూ ఉపరితలానికి తీసుకువచ్చి ఆవిరిగా మార్చి టర్బయిన్లను తిప్పడం ద్వారా విద్యుత్ ఉత్పాదన జరుగుతుంది. ఈ సందర్భంగా ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నక్కపల్లి మండలం డిఎల్‌పురం టీచర్ టి.శివజ్యోతి, 9వ తరగతివిద్యార్థి జి స్వామి డీఈఓ చేతులమీదుగా బహుమతులు అందుకున్నారు.

సాలూరుకి రైలుబండి

విశాఖ-విజయనగరం ప్యాసింజర్‌నే సాలూరు వరకూ కొనసాగింపు

ఈ నెలలోనే ప్రారంభించనున్నట్లుగా సంకేతాలు

సాలూరు, న్యూస్‌లీడర్: తమ ప్రాంతానికి రైలు బండి కావాలని కోరుకుంటున్న సాలూరు పరిసర ప్రాంతాలవాసుల కల నెరవేరనుంది. త్వరలోనే సాలూరుకి ప్యాసింజర్ రైలు అందుబాటులోకి రానున్నట్లుగా తూర్పు కోస్తా రైల్వే వర్గాలు నిర్ధారిస్తున్నాయి. ఇప్పటికే విశాఖ-విజయనగరం(67292/91) మధ్య నడుస్తున్న ప్యాసింజర్ రైలునే సాలూరు వరకూ పొడిగించేందుకు రైల్వేశాఖ యోచిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫిబ్రవరి నెలలోనే సాలూరుకి రైలు బండి ప్రారంభించనున్నారు. నిత్యం విజయనగరం, విశాఖపట్టణాలకు వెళ్లడానికి బస్సులపైనే ఆధారపడుతున్న సాధారణ ప్రయాణికులు, చిరు వ్యాపారులు, కార్మికులకు ఈ రైలు వరంగా మారనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదీ ప్రణాళిక: విద్యుత్తు రైలు తిరిగేందుకు వీలుగా గతేడాది సెప్టెంబరులోనే బొబ్బిలి-సాలూరు మధ్య లైనంతా విద్యుదీకరణ పనులు శరవేగంగా పూర్తిచేశారు. అక్టోబరు 17వ తేదీన తూర్పుకోస్తా రైల్వే డీఆర్ఎం ముకుల్ మాథూర్ స్వయంగా ట్రయల్ రన్ పరిశీలించారు. త్వరలోనే విశాఖ నుంచి సాలూరుకి రైలు నడవనుందని సంకేతాలు వెలువడినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్యాసింజరు రైలు ఉదయం 6.15 గంటలకు విజయనగరంలో బయలుదేరి 7.30 గంటలకు విశాఖపట్టణం చేరుకుంటుంది. తిరిగి రాత్రి 6.05 గంటలకు విశాఖలో బయలుదేరి 7.15కి విజయనగరం చేరుకుని రాత్రంతా అక్కడే ఉండిపోతుంది. అందుకే ఆదే ప్యాసింజరు రైలుని విజయనగరంలో నిలిపేయకుండా బొబ్బిలి మీదుగా రాత్రి 9.30 గంటలకు సాలూరుకి చేరుకునేలా కొనసాగించడానికి ఆమోదం లభించినట్లుగా విశ్వసనీయ సమాచారం. రాత్రంతా సాలూరులోనే ఉండి తెల్లవారుఝామున 4.30 గంటలకు తిరిగి విశాఖ బయలుదేరేలా ప్రణాళిక రచించారు. దీనివల్ల రైల్వేశాఖకు సైతం ఎంతో ఉపయోగమన్న అభిప్రాయం వెలువడుతోంది.

కాఫీ ప్రాజెక్ట్ ఒప్పందం రద్దుచేయాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : చింతపల్లి మండలంలో కాఫీ కొను గోలును ప్రైవేటుసంస్థకు అప్పగించే ఒప్పందాన్ని రదుచేయాలని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియాకు జాతీయ ఆదివాసీ సమాఖ్య అధ్యక్షుడు గదుతురి రామ్‌గోపాల్ ఫిర్యాదుచేశారు. ఈ విషయంపై వినతిపత్రాన్ని విలేకరులతో మాట్లాడుతూ అందచేశారు. ప్రభుత్వ జీవో 33 ప్రకారం గిరిజన ప్రాంతంలో రూ 526 కోట్ల కాఫీ ప్రాజెక్టును అమలు చేస్తోందని, జీసీసీ గిరిజనరైతుల పండించే కాఫీకి మార్కెటింగ్‌ను కల్పిస్తోందన్నారు. 15 కోట్ల రూపాయలను అప్పనంగా ధారాదత్తం చేయడం దుర్మార్గమన్నారు. అక్రమ వ్యవహారానికి అడ్డుకట్టవేసి, గిరిజన కాఫీ రైతులకు న్యాయం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సిసోడియాను కోరారు.

రైతుకు రొక్కం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సంవత్సరం రూ. 60 వేల కోట్ల కేటాయింపులు చేశామని ఆయన వివరించారు. గ్రామ సడక్ యోజనకు రూ. 19 వేల కోట్లు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని కూడా ఆయన తెలిపారు. గడచిన నాలుగేళ్లలో 1.53 కోట్ల ఇళ్లను నిర్మించి ఇచ్చామని, మార్చి నాటికి దేశంలోని అన్ని ఇళ్లకూ విద్యుత్ సరఫరా చేస్తామని కూడా ఆయన ప్రకటించారు. అలాగే, ఎల్ఈడీ బల్బులతో దేశంలో రూ. 50 వేల కోట్లను ఆదా చేశామని, ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంతో పేద, మధ్య తరగతి ప్రజలకు రూ. 3 వేల కోట్ల ఆదా జరిగిందని తెలిపారు. కొత్తగా ఏడు ఎయిమ్స్ ఆసుపత్రులను తీసుకు వచ్చామని, హర్యానాలో కొత్త ఎయిమ్స్ రాబోతోందని కూడా ఆయన చెప్పారు. 22 రకాల పంటలకు మద్దతు ధరను పెంచామని గోయల్ తెలిపారు. బ్యాంకింగ్‌ను ప్రక్షాళన చేసినట్లు పేర్కొన్నారు. అధిక వృద్ధి సాధించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పారదర్శకతలో కొత్త పుంతలు తొక్కుతున్నట్లు చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజనకు భారీగా నిధులు సమకూర్చినట్లు తెలిపారు. భారత దేశ వనరులను పేదలు మొదట అనుభవించగలిగేలా చేస్తున్నామన్నారు. గ్రామీణ రోడ్ల నిర్మాణాన్ని మూడు రెట్లు పెంచినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో ఉండే సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పేదలకు ఆహారం అందజేయడానికి రూ.1.7 లక్షల కోట్లను కేటాయించినట్లు చెప్పారు. గత ప్రభుత్వాలు కేవలం ఉత్తుత్తి వాగ్దానాలను మాత్రమే చేశాయని ఆరోపించారు.

అసంఘటిత

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తి ఈ పథకంలో చేరితే నెలకు రూ.100 కడితే సరిపోతుందన్నారు. 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుందనీ, ఇందుకోసం ఇప్పటికే రూ.500 కోట్లు మంజూరు చేశామన్నారు. ఈ పథకంతో దాదాపు 10 కోట్ల మంది కార్మికులు, సిబ్బంది లబ్ధి పొందుతారని చెప్పారు.

రూ మూడు లక్షల కోట్లకు పెరిగిన రక్షణ బడ్జెట్

న్యూఢిల్లీ : రక్షణ శాఖకు రూ మూడు లక్షల కోట్లు కేటాయించినట్టు ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. పార్లమెంట్‌లో గురువారం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ సైనికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. ఇప్పటికే వన్ ర్యాంక్ వన్ పెన్షన్ కోసం రూ 35,000 కోట్లు కేటాయించామన్నారు. సైనికులకు అలవెన్సులు, వేతన పెంపు చేపట్టామన్నారు. సైనికులే దేశానికి గర్వకారణమని, 40 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఒన్ ర్యాంక్ ఒన్ పెన్షన్‌ను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలుచేసిందన్నారు. ప్రభుత్వం త్వరలో నేషనల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పోర్టల్‌ను అభివృద్ధి చేస్తుందన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఏపీ ప్రస్తావనేదీ?: చంద్రబాబు

న్యూఢిల్లి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బడ్జెట్‌లో అసలు ఏపీ ప్రస్తావనే లేకపోవడం దారుణమని అన్నారు. విభజన సమస్యలపై చివరి బడ్జెట్‌లోనూ స్పందించకపోవడాన్ని బట్టే ఏపీపై వారికి ఎంత కమిట్‌మెంట్ ఉందో తెలుస్తోందన్నారు. ఏపీలో జరుగుతున్న నిరసనలు సరైనవేనని కేంద్ర బడ్జెట్‌తో మరోసారి నిరూపించిందని అన్నారు. బడ్జెట్‌లో రైల్వేజోన్, కడప స్టీల్ ఫ్యాక్టరీతో పాటు ఏపీకి అందాల్సిన నిధులు, కేటాయింపులు, రాయితీల గురించి ప్రస్తావించలేదని చంద్రబాబు మండిపడ్డారు.

8 కోట్ల కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు!!

న్యూఢిల్లి, కేంద్రం ప్రభుత్వం పేద కుటుంబాలకు బడ్జెట్ కానుక అందించింది. ఉజ్వల పథకం కింద 2020 నాటికి 8 కోట్ల కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందిస్తామని ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఇప్పటిదాకా ఈ పథకం కింద ఆరు కోట్ల కుటుంబాలకు కనెక్షన్లు అందించామని పేర్కొన్నారు. 2016లో ప్రారంభమైన ఈ స్కీమ్ ద్వారా తొలిగా 5 కోట్ల కుబుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని కేంద్రం లక్ష్యంగా నిర్దేశించుకుంది. అయితే 2018 బడ్జెట్ ప్రసంగంలో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ.. ఉజ్వల స్కీమ్‌ను 2021 నాటి కల్లా 8 కోట్ల కుబుంబాలకు చేరువ చేస్తామని ప్రకటించారు. జనవరి నెలలో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు.. దేశంలో ఎల్‌పీజీ కవరేజ్ దాదాపు 90 శాతానికి చేరిందని తెలిపారు. 2014లో ఇది 55 శాతంగా ఉందన్నారు. ఉజ్వల స్కీమ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం పేద కుటుంబా లకు అందించే ప్రతి ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్‌కు రూ.1,600 సబ్సిడీ రూపంలో అందిస్తోంది.

రైతులపై మోడీ ప్రేమ

(ప్రత్యేక ప్రతినిధి)

ఊహించినదే జరిగింది. రైతులకు డైరెక్టుగా నగదు ఇచ్చే ఏర్పాటును కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్న ఊహాగానాలే నిజం అయ్యాయి. రైతులకు పెట్టుబడి నిధిని సమకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లోనే ఆ పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం. పీయూష్ గోయల్ బడ్జెట్ ప్రకటనలో రైతులకు పెట్టుబడి సాయం అందించే పథకాన్ని ప్రకటించారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పేరుతో ఈ పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. దీని ప్రకారం ప్రతియేటా రైతులకు ఆరువేల రూపాయల పెట్టుబడి నిధిని సమకూర్చనున్నారు. అది మూడు విడతలుగా.. ప్రతి నాలుగు నెలలకూ ఒకసారి రైతుల అకౌంట్లలోకి వేయనున్నారు. దీన్ని గత ఏడాది డిసెంబర్ నుంచినే ప్రారంభిస్తున్నట్టుగా కేంద్రం ప్రకటించింది. ఈ లెక్క ప్రకారం తక్షణం రైతుల ఖాతాల్లోకి రెండు వేల రూపాయలు జమ అవుతాయి. ఎన్నికలలోపే మరో రెండు వేల రూపాయల జమ అయ్యే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. ఇదంతా ఓట్లే లక్ష్యంగా వేస్తున్న ఎన్నికల వల అని వేరే చెప్పనక్కర్లేదు. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం డెబ్బై ఐదువేల కోట్ల రూపాయల మొత్తాన్ని కేటాయించినట్టుగా తెలుస్తోంది. ఇదివరకూ రైతులకు సబ్సీడీలను ఎరువు కంపెనీలకూ గత్రా మళ్లించే వాళ్లు. వాటిని రద్దుచేస్తూ.. డైరెక్టుగా రైతులకు పెట్టుబడి నిధిని సమకూరుస్తున్నారని నిపుణులు అంటున్నారు. మరి ఎన్నికల ముందు రైతులే లక్ష్యంగా సంధించిన ఈ అస్త్రంతో మోడీ హవా ఏ మేరకు పెరుగుతుందో చూడాలి. రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుండా.. కేంద్రమే డైరెక్టుగా రైతుల అకౌంట్లలోకి ఈ డబ్బును జమ చేయనుంది.

నల్ల చొక్కాతో అసెంబ్లీకి బాబు



అమరావతి: కేంద్రం తీరుకు నిరసనగా ప్రత్యేకా హోదా, విభజన హామీల సాధన సమితి చేపట్టిన రాష్ట్ర బంద్‌కు సంఘీభావంగా రాష్ట్ర చంద్రబాబు నల్ల చొక్కా ధరించి అసెంబ్లీకి వచ్చారు. ఏపీ హక్కుల సాధనకు కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలంటూ సీఎం కార్యాచరణ ప్రకటించారు. విభజన చట్టం అమలులో కేంద్రం మొండిచేయి చూపిస్తున్నందున, కేంద్రం పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెడుతున్నందున ఈరోజు నిరసన దినంగా పాటించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం సహాయనిరాకరణకు నిరసనగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు నల్లదుస్తులు ధరించి రావాలని సీఎం సూచించారు. ఈ నేపథ్యంలో పలువురు సభ్యులు కూడా నల్లదుస్తులు ధరించి సభకు హాజరయ్యారు.

దేశం దిశ బాగుంది



ప్రధాని నరేంద్ర మోడీ నాయక త్వంలో భారత దేశంలో సరైన మార్గంలో ప్రయాణిస్తోందని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు.లోక్ సభలో ఆయన తాత్కాలిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు.ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లి అనారోగ్యం కారణంగా తాను బడ్జెట్ పెడుతున్నానని చెప్పారు.దేశం లో అవినీతి తగ్గించాం. ప్రగతి వేగం పెంచాం. స్వచ్ఛతామిషన్ కింద కోట్ల మంది గృహాలకు టాయిలెట్లు ఇచ్చాం.ఆర్థిక వ్యవస్థ అంతా సజావుగా సాగుతోంది. సామాన్యుల ఆకాంక్షలు నెరవేర్చే విదంగా, రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే విదంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన చెప్పారు.ఇప్పుడు సరైన మార్గంలో వెళుతున్న భారత్ 2022 నాటికి స్థిరమైన రూపు దాల్చుతుందని ఆయన అన్నారు.

మధ్య తరగతి పన్ను చెల్లింపుదారులకు శుభవార్త

న్యూఢిల్లీ : వేతన జీవులు, పింఛనుదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల ఆదాయపు పన్ను పరిమితిని రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటన గోయల్ నోటి నుంచి వెలువడిన వెంటనే నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా బల్లలు చరుస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

కేంద్రబడ్జెట్ ముఖ్యాంశాలు

(మొదటి పేజీ తరువాయి)

- రాష్ట్రాలికచ్చే ఆర్థిక వాటాను పెంచాం.
- సహకార సమాఖ్యస్ఫూర్తికి అనుగుణంగా వ్యవహరిస్తున్నాం
- బ్యాంకింగ్ రంగంలో 4ఆర్ ప్రవేశపెట్టాం
- మొండిబకాయిలు మూడు లక్షల కోట్లు వసూలు చేశాం
- మా చర్యల కారణంగా 3 బ్యాంకులపై ఆంక్షలు తొలిగాయి.
- బ్యాంకుల సరైన స్థితి ప్రజల ముందుంచాలని ఆర్‌బీఐని కోరాం
- బ్యాంకుల విలీనాన్ని చేపట్టాం.
- ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడటమే మా ధ్యేయం
- మేం అవినీతి రహిత పాలనను అందించాం.
- స్వచ్ఛభారత్ ద్వారా ప్రవర్తనలో మార్పు తెచ్చాం.
- బహిరంగ మలమూత్ర విసర్జనను అరికట్టాం.
- రెరా ద్వారా నియంత్రణను విధించాం.
- రిజర్వేషన్లను యథాతథంగా ఉంచుతూ కొత్త
- రిజర్వేషన్లు తీసుకొచ్చాం.
- సినీనిర్మాణానికి సింగిల్ విండో అనుమతులు
- సినిమా టికెట్లపై జీఎస్టీ 12 శాతానికి తగ్గింపు
- పైరసీ అరికట్టడం కోసం యాంటీ కామ్ కార్డింగ్ ప్రొవిజన్ యాక్ట్
- అతి తక్కువ ఖర్చుతో డేటా, వాయిస్ కాల్స్
- టెలికాం రంగంలో విప్లవాత్మకమైన మార్పులు
- ప్రపంచంలోనే అతి తక్కువ ఖర్చుతో డేటా, వాయిస్ కాల్స్ సేవలు
- 24 గంటల్లో ఐటీఆర్ ప్రాసెస్, రిఫండ్
- 2030 నాటికి భారత్‌లో ఎలక్ట్రానిక్ వాహనాలు
- రైల్వే బడ్జెట్ రూ. 64,587 కోట్లు
- రేల్వేశాఖకు రూ. 64, 587 కోట్ల బడ్జెట్ కేటాయింపు
- రైల్వే చరిత్రలోనే ప్రమాదాలు జరగని ఏడాది
- బారీగేజ్‌లో కాపలా లేని గేట్లను తొలగించాం.
- త్వరలోనే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు
- ప్రతి ఒక్కరికి ఇళ్లు
- సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో 10 రెట్ల వృద్ధి
- 2022 నాటికి ప్రతి ఒక్కరికి ఇళ్లు
- దేశవ్యాప్తంగా ప్రతి ఇంటికీ విద్యుత్ సౌకర్యం కల్పించాం
- దేశవ్యాప్తంగా అత్యంత వెనుకబడిన 150
- జిల్లాలపై ప్రత్యేక దృష్టి
- దేశంలో ప్రస్తుతం 21 ఎయిమ్స్, త్వరలోనే
- హరియాణలో 22వ ఎయిమ్స్
- అంగన్‌వాడీ టీచర్ల జీతం 50 శాతం పెంపు
- జాతీయ గ్రామీణుపాధి హామీ పథకం
- ఈఎస్‌ఐ పరిధి 15 వేల నుంచి 21 వేలకు పెంపు
- ఆవుల సంరక్షణకు ప్రత్యేక పథకం
- ఆవుల సంరక్షణకు కమిషన్ ఏర్పాటు
- గ్రామీణ భారతంలో 98శాతం మరుగుదొడ్లు
- 50కోట్ల మందికి అండగా ఆయుష్మాన్ భారత్‌ను
- గ్రామీణ, పట్టణాల మధ్య అంతరాల తొలగింపునకు కృషి గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలను మెరుగు
- గ్రామీణ సడక్‌యోజనలో భాగంగా రహదారుల నిర్మాణం
- మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకానికి రూ.60వేల కోట్లు
- మార్చి వరకు దేశంలో అన్ని ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు
- 22 రకాల పంటలకు మద్దతు ధర
- ప్రధానమంత్రి సడక్‌యోజనకు రూ.19వేల కోట్లు ఖర్చు
- ఇప్పటివరకూ రూ.3వేల కోట్ల పేదల ధనం ఆదా
- అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం.

సినిమాలకు సింగిల్ విండో

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో సినీ రంగంపై వరాల జల్లు కురిపించారు. మన సినిమాలకు సింగిల్ విండో పద్ధతిలో షూటింగ్‌లకు అనుమతి ఇవ్వనున్నట్టుగా ప్రకటించారు. ఇప్పటి వరకు విదేశీ చిత్రాలకు మాత్రమే అమల్లో ఉన్న ఈ పద్ధతిని ఇక పై స్వదేశీ చిత్రాలకు కూడా అనుసరించనున్నట్టుగా తెలిపారు. సినిమా టికెట్లపై జీఎస్టీని కూడా 12 శాతానికి తగ్గిస్తున్నట్టుగా బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. సినీరంగాన్నిపట్టి పీడిస్తున్న పైరసీని అరికట్టేందుకు యాంటీ కామ్ కార్డింగ్ ప్రొవిజన్ యాక్ట్‌ను సినిమాటోగ్రఫి చట్టానికి జత చేయనున్నట్టుగా తెలిపారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ సర్జికల్ స్ట్రయిక్స్ నేపథ్యంలో తెరకెక్కిన ఉరీ చిత్రంపై ప్రశంసలు కురింపిచారు.

ప్రజలకు రూ.80 వేల కోట్లు లబ్ధి చేకూర్చాం

న్యూఢిల్లీ : ఒకే దేశం – ఒకే పన్ను విధానంలో భాగంగా అమలు చేస్తున్న వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ని ఎప్పటికప్పుడు తగ్గిస్తూ, వినియోగదా రులకు దాదాపు రూ.80 వేల కోట్ల మేరకు లబ్ధి చేకూర్చినట్లు ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. పేద, మధ్య తరగతి వర్గాలవారికి ప్రయోజనకరంగా ఈ పన్నును తగ్గిస్తున్నట్లు తెలిపారు. పేదలు, మధ్య తరగతి వినియోగదారులు ఉపయోగించే అత్యధిక వస్తువులు, సేవలపై జీఎస్టీని తగ్గించామన్నారు. వీరు వినియోగించే వస్తువులపై సున్నా శాతం నుంచి 5 శాతం వరకు మాత్రమే పన్ను విధిస్తున్నట్లు తెలిపారు. జనవరి నెలలో జీఎస్టీ వసూళ్లు రూ.1 కోట్లను దాటినట్లు తెలిపారు. వ్యాపారం చేయడం సులువుగా మార్చామన్నారు.

ఆర్థికమంత్రిగా బడ్జెట్ ప్రసంగం తొలిసారి

న్యూఢిల్లి, : వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ తాత్కాలిక బడ్జెట్‌ను శుక్రవారం పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రవేశపెట్టారు. ప్రస్తుత ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. ఈ తాత్కాలిక బడ్జెట్‌ను తాత్కాలిక ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ లోక్‌సభలో ప్రవేశపెట్టడం ఇది తొలిసారి. కాగా, ఆర్థిక మంత్రిగా ఆయనకు ఇది రెండోసారి గత ఐదు సార్లు కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అరుణ్‌జైట్లీ ప్రస్తుతం అనారోగ్య కారణాల రీత్యా అమెరికాలో చికిత్స తీసుకుంటుండంతో గోయల్ బడ్జెట్ ప్రసంగం చేస్తున్నారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో కేంద్రమంత్రిగా పనిచేసిన వేద్ ప్రకాశ్ గోయల్ కుమారుడే పీయూష్ గోయల్. 1964 జూన్ 13న గోయల్ జన్మించారు. ముంబయిలోని మతుంగాలో పాఠశాల విద్యను పూర్తిచేసిన గోయల్.. సీఏగా ఆల్‌ఇండియా రెండో ర్యాంక్ సాధించారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి అడుగుపెట్టి బీజేపీలో చేరారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా బోర్డుల్లో ప్రభుత్వ నామినీ సభ్యుడిగా పనిచేశారు. భాజపాలో అనేక కీలక పదవులు చేపట్టారు. 2016లో మహారాష్ట్ర నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. విద్యుత్, బొగ్గు, గనుల శాఖలకు సహాయమంత్రిగా వ్యవహరించారు. 2017 సెప్టెంబరు 3న గోయల్ రైల్వే మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. పీయూష్ గోయల్ ఆర్థిక మంత్రిగా తాత్కాలిక బాధ్యతలు చేపట్టడం ఇది రెండోసారి. గతేడాది మే నెలలో అరుణ్‌జైట్లీ కిడ్నీ సంబంధిత శస్త్రచికిత్స కోసం ఆసుపత్రిలో చేరారు. ఆ సమయంలో గోయల్‌కు ఆర్థికశాఖ బాధ్యతలు అప్పగించారు. 2018 మే నుంచి ఆగస్టు వరకు ఆయన ఈ పదవిలో కొనసాగారు. ఇటీవల జైట్లీ మరోసారి అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం అమెరికా వెళ్లారు. దీంతో గోయల్ మళ్లీ తాత్కాలిక ఆర్థికమంత్రి బాధ్యతలు చేపట్టారు. ఈ హోదాలో నేడు లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. అంతకు ముందు బడ్జెట్ ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. కేంద్ర తాత్కాలిక ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు.


బడ్జెట్ సూట్‌కేస్‌తో పార్లమెంట్‌కు



న్యూఢిల్లి, : సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్రప్రభుత్వం రూపొందించిన చివరి బడ్జెట్‌ను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రతుల సూట్‌కేస్‌తో ఆర్థిక శాఖ కార్యాలయం నుంచి బయల్దేరిన పీయూష్ గోయల్ ఆనవాయితీ ప్రకారం రాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిశారు. అక్కడి నుంచి గోయల్ బృందం పార్లమెంట్‌కు చేరుకుంది. అటు సభ్యులకు అందించే బడ్జెట్ పత్రాలు కూడా పార్లమెంట్‌కు చేరుకున్నాయి.

జంప్‌జిలానీల సంగతేంటి?

స్పీకర్‌ని నిలదీసిన విష్ణుకుమార్‌రాజు-అడ్డుకున్న సీఎం, అచ్చెన్న



అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ముగ్గురు ఎమ్మెల్యేల రాజీనామాను ఆమోదిస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకున్నారు. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన మేడా మల్లిఖార్జునరెడ్డి, టీడీపీ నుంచి జనసేనలో చేరిన రావెల కిశోర్‌బాబు, బీజేపీ నుంచి జనసేనలో చేరిన ఆకుల సత్యనారాయణ రాజీనామాలకు స్పీకర్ ఆమోదముద్ర వేశా రు. పార్టీ మారే సమయంలోనే ఈ ముగ్గురు తమ ఎమ్మెల్యే పదవులకు, పార్టీ ప్రాథమిక సభ్యత్వాలకు రాజీనామా చేశారు.

మంత్రి, ఎమ్మెల్యే మాటల యుద్ధం

ఏపీ అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ముగ్గురు ఎమ్మెల్యేల రాజీనామాను ఆమోదిస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి అచెన్నాయుడు, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మధ్య మాటల యుద్ధం జరిగింది. ఇద్దరూ పరస్పరం విమర్శలు చేసుకున్నారు. బీజేపీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ ఎందుకు రాజీనామా చేశాడో సమాధానం చెప్పాలని విష్ణుకుమార్ రాజును మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేయగా.. టీడీపీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఎందుకు రాజీనామా చేశాడో చెప్పాలని విష్ణుకుమార్ రాజు కౌంటర్ వేశారు.కేవలం ముగ్గురు ఎమ్మెల్యేల రాజీనామాలను ఆమోదిస్తే సరిపోదని విష్ణుకుమార్ రాజు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. పార్టీ ఫిరాయించిన 23 మంది ఎమ్మెల్యేలను ఎందుకు బయటకు పంపడంలేదని ప్రజలు అడుగుతున్నారని తెలిపారు. 'ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చిందో మంత్రి యనమల రామకృష్ణుడుకు తెలుసు. అందుకే ఆయన నల్ల చొక్కా ధరించలేదు' అని పేర్కొన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా సాధించేందుకు వైఎస్ జగన్ పోరు ఉధృతం చేశారని గ్రహించిన టీడీపీ యూటర్న్ తీసుకుందని ఎద్దేవా చేశారు. 'మొన్నటివరకు జగన్, పవన్, బీజేపీ ఒకటి అని విమర్శలు చేశారు. ఇప్పుడు మళ్లీ పవన్ కల్యాణ్‌పై ప్రేమ కురిపిస్తున్నారు. మిత్ర ద్రోహం చేసిన పార్టీ టీడీపీ అని విమర్శించారు.

కక్ష సాధింపే విశాల దృక్పథమా?: చంద్రబాబు

నేటి నుంచి ఈ నెల 10వ తేదీ వరకు ప్రత్యేక హోదా కోసం రాష్ట్ర స్థాయిలో నిరసనలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతలకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11 నుంచి 14 వరకు జాతీయపార్టీలతో కలిసి ఢిల్లీలో ధర్మపోరాటం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పిస్తామని వివరించారు. ఎలక్షన్ మిషన్ 2019లో భాగంగా తెదేపా నేతలు, ప్రజాప్రతినిధులతో ఆయన శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుదుతూ, కేంద్రం రాష్ట్రానికి న్యాయం చేస్తుందని ఆఖరి బడ్జెట్ వరకు ఎదురు చూశామని.. తమలో సహనం పూర్తిగా నశించిపోయిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పార్లమెంట్ చివరి సమావేశాలు కూడా ప్రారంభం అయ్యాయని.. 5ఏళ్లు ఎదురు చూసినా ప్రధాని మోదీ చేసిందేమీ లేదని మండిపడ్డారు. విశాల ద ృక్పథం గురించి మోదీ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు భాజపాకు విశాల ద ృక్పథం ఎక్కడుందని సీఎం ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌పై కక్ష సాధించడం విశాల ద ృక్పథమా అని నిలదీశారు. బీజేపీయేతర పార్టీలే లక్ష్యంగా వేధింపులు జరుపుతున్నారని ధ్వజమెత్తారు. అందులో భాగంగానే తాజాగా యూపీలో అఖిలేశ్‌యాదవ్, మాయావతిపై ఐటీ దాడులు చేశారన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని నేతలకు సూచించారు. కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికీ పార్టీలో తగిన గుర్తింపు ఇస్తామని స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా ఉద్యమంలో, సమైక్యాంధ్ర ఆందోళనల్లో పాల్గొన్నవారిపై కేసులు ఎత్తివేశామని గుర్తుచేశారు. రాష్ట్ర హక్కుల కోసం పోరాడేవారికి అండగా ఉంటామని పునరుద్ఘాటించారు. ఈ రోజు శాంతియుతంగా నిరసనలు తెలపాలని చంద్రబాబు నేతలకు దిశానిర్దేశం చేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చెప్పారు. హైకోర్టులో రూ.250 కోట్లు డిపాజిట్ చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని చెప్పారు. అగ్రిగోల్డ్ వైఎస్ హయాంలో జరిగిన కుంభకోణమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ నిందితులను అరెస్ట్ చేశామని.. అగ్రిగోల్డ్ ను ప్రోత్సహించిన వారే తెదేపాపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు.

శాసనమండలిలో గందరగోళం..

బీజేపీ, టీడీపీ మాటల యుద్ధం

అమరావతి: శాసనమండలిలో గందరగోళం నెలకొంది. మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం లేదంటూ బీజేపీ ఎమ్మెల్సీలు పోడియంలోకి దూసుకెళ్లారు. దీంతో బీజేపీ ఎమ్మెల్సీలను టీడీపీ ఎమ్మెల్సీలు చుట్టుముట్టారు. చంద్రబాబు వల్లే ప్రత్యేక హోదా రాలేదంటూ బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ ఆరోపణలకు దిగడంతో.. టీడీపీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. అడ్డగోలుగా మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. పరిస్థితులను చక్కదిద్దేందుకు రంగంలోకి దిగిన చీఫ్ విప్ పయ్యావుల కేశవ్.. సభ్యులకు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు.

ఆదాయంపన్ను పరిధి పెంపు రాజకీయ జిమ్మిక్కే: విపక్షం

న్యూఢిల్లీ: ఆదాయంపన్ను పరిధి పెంపు రాజకీయ జిమ్మిక్కేనని విపక్షం ఆరోపిస్తోంది. ఆదాయం పన్ను మినహాయింపులో మోదీ వ్యూహాత్మక ఎత్తుగడ వేసినట్లు స్పష్టమవుతోంది. పన్ను మినహాయింపు పరిధి రూ. 2.50 లక్షల నుంచి రూ. 5లక్షలకు పెరిగినా అమలయ్యేది వచ్చే ఆర్థిక సంవత్సరం 2019-20లోనే... అమలు భారం మాత్రం రాబోయే ప్రభుత్వం మీద పడనుంది. దీన్ని రాజకీయ జిమ్మిక్కుగా విపక్షాలు అభివర్ణిస్తున్నాయి. ఎన్నికల సందర్భంగా ఎన్నికల తాయిలాలు మోదీ ప్రకటించారని విపక్షాలు విమర్శించాయి. 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర మధ్యంతర బడ్జెట్‌ను పీయూష్ గోయల్ శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

సిటీలో బంద్ దృశ్యాలు



మద్దిలపాలెం హైవేపై బంద్ పాటిస్తున్న సీపీఐ నాయకులు



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను చెప్పుతో కొడుతున్న సీపీఐ నాయకులు



ఏయూ మెయిన్ గేట్ వద్ద ఏపీఎన్‌జీవో నాయకులు నిరసన



ఆర్టీసీ యదాతదం

కుప్పకూలిన వాయుసేన విమానం..

బెంగళూరు : భారత వాయు సేనకు చెందిన మిరాజ్ 2000 విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పైలట్ ప్రాణాలు కోల్పోయారు. బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) విమానాశ్రయం వద్ద ఈ విమానం ప్రమాదానికి గురైంది. ప్రమాద సమయంలో విమానంలో ఇద్దరు పైలట్లు ఉన్నారు.



విమానం కూలిన అనంతరం వారిని సహాయ సిబ్బంది బయటకు తీశారు. ఒకరు మరణించగా, మరొకరు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**